Licensed to post without Prepayment No. J/Nellore/003/15-17 R.N.I.No.25359/74 - PLG/NL/9-10/03

నెల్లూరు, 12.05.2017, శుక్రవారం సంపుటి : 36 సంచిక : 49 పేజీలు : 12, వెల : ₹ 5




# లాయర్

వ్యవస్థాపకులు : తుంగా రాజగోపాలరెడ్డి సంగ్రాహకులు : తుంగా శివప్రభాత్‌రెడ్డి

www.lawyerteluguweekly.com



## ఢిల్లీ చూపు...

# ఎవరి వైపు?



### బీజేపీకి జై అన్న జగన్... రాష్ట్రపతి ఎన్నికల తర్వాత మారనున్న సమీకరణలు

### తెలుగుదేశంలో గుబులు... అంతుబట్టని బీజేపీ వ్యూహం

ఇటీవలే బాలకృష్ణ హీరోగా నటించిన 'గౌతమీపుత్ర శాతకర్ణి' సినిమా చూసాం. భారత ఉపఖండంలోని చిన్నచిన్న రాజ్యాలన్నింటిని జయించి ఒకే పరిపాలన క్రిందకు తేవాలన్న లక్ష్యంతో శాతకర్ణి అన్ని రాజ్యాలను జయిస్తూ పోతుంటాడు. ఇప్పుడు భారత ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్నది కూడా అలాంటి యుద్ధమే! అన్ని రాష్ట్రాలలోనూ బీజేపీ జెండా ఎగురవేయాలని, ఒక్కో రాష్ట్రాన్ని ఆక్రమించుకుంటూ పోవాలన్నది నరేంద్ర మోడీ పన్నాగం.


ఆయన ఆలోచనలు ఒక్కొక్కటిగా ఫలిస్తున్నట్లే కనిపిస్తున్నాయి. కాబట్టే ముస్లిం ప్రాబల్యంగల జమ్మూ కాశ్మీర్‌లో మిత్రపక్షం పిడిపితో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమే కాకుండా ఈశాన్య రాష్ట్రాలైన అస్సాం, అరుణాచల్‌ప్రదేశ్‌లలో బీజేపీ సొంతంగా జెండా ఎగురవేయగలిగింది. పెద్దరాష్ట్రమైన యూపీలో పాగా వేసింది. ఒక్కో రాష్ట్రంలో జెండా ఎగురవేయడానికి నరేంద్ర మోడీ ఒక్కో విధానాన్ని అనుసరిస్తున్నారు.

ఈ పరంపరలోనే ఈసారి మోడీ గ్యాంగ్ దక్షిణాది రాష్ట్రాలపై ప్రధానంగా దృష్టి సారించింది. దక్షిణాది రాష్ట్రాల విషయానికొస్తే ఆంధ్రప్రదేశ్‌లో బలపడడం ఆ పార్టీకి మొదటి నుండి సవాల్‌గానే మారింది. ఇక్కడ బీజేపీ బలహీనత అంతా కూడా తెలుగుదేశమే! ఆ పార్టీతో పొత్తే బీజేపీని ఎదగనీయకుండా చేస్తోంది. టీడీపీ నిలవడం కోసం బీజేపీ కూలబడుతోంది. ఒక్క మాటలో చెప్పాలంటే ఏపిలో టీడీపీని కాపాడేందుకు బీజేపీ భవిష్యత్‌ను, ఇక్కడ బీజేపీ కార్యకర్తల బ్రతుకులను పణంగా పెట్టారని చెప్పవచ్చు.

అయితే ఇకముందు టీడీపీ కోసం తమ పార్టీని బలిపెట్టడానికి బీజేపీ నాయకులు సిద్ధంగా లేరు. ముఖ్యంగా రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఆంధ్రా, తెలంగాణలలో బలపడేందుకు ఈ పార్టీ అధ్యక్షుడు అమిత్‌షా యాక్షన్‌ప్లాన్ సిద్ధం చేసుకున్నట్లు సమాచారం. ఏపిలో ఎవరితో కలిసి పయనించాలనేదానిపై త్వరలోనే మోడీ, అమిత్‌షాలు ఒక స్పష్టతకు వచ్చే అవకాశముంది. టీడీపీతో కలిసి ప్రయాణించడం వారికి సుతారం ఇష్టం లేదు. 2014ఎన్నికలప్పుడే ఒంటరిగా పోటీ చేయాలని భావించారు. కాని ప్రజల్లో నరేంద్ర మోడీ క్రేజ్‌ను గుర్తించిన చంద్రబాబు ఆంబానీల స్థాయిలో పైరవీలు సాగించి బీజేపీతో పొత్తు కలిసేలా చేసాడు. ఆ పొత్తు చంద్రబాబుకు అధికారాన్ని తెచ్చిపెట్టింది.

ఇప్పుడు కూడా చంద్రబాబు బీజేపీని వదలాలనుకోవడం లేదు. దేశవ్యాప్తంగా బీజేపీకి అనుకూలంగా వస్తున్న ఫలితాలను చూస్తున్నాడు కదా! కాని మోడీ, అమిత్‌షాలు మాత్రం ఇక టీడీపీతో కలిసి ప్రయాణించకూడదని

(మిగతా 11వ పేజీలో)



■ నారాయణ ఇంట విషాదం

■ నిషిత్ దుర్మరణం

## తల్లడిల్లిన తండ్రి గుండె

(వివరాలు 10వ పేజీలో)

## జయహో జిఎస్ఎల్‌వి

5లో



సార్క్‌కు కానుక

## ఆవాసం ఛైర్మెన్‌గా వెంకయ్య

3లో



ఐరాసాలో నెల్లూరీయుడి హవా



### నడికుడి - శ్రీకాళహస్తి కొత్త బ్రాడ్‌గేజ్ లైన్‌కు

# భూసేకరణ పూర్తిచేయాలి

### ఇన్‌ఛార్జి కలెక్టర్ ఏఎండి ఇంతియాజ్



నడికుడి–శ్రీకాళహస్తి కొత్త బ్రాడ్‌గేజ్ లైన్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ కార్యక్రమాన్ని సత్వరం పూర్తిచేయాలని జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ ఏఎండి ఇంతియాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన తన ఛేంబర్‌లో రైల్వే, రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ రైల్వేలైన్ జిల్లాలోని 11మండలాల్లో 57గ్రామాల మీదుగా వెళుతుందన్నారు. రెవెన్యూ, రైల్వే, ఏపిటీఆర్ ఏజెన్సీ వారు సంయుక్తంగా సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో నెల్లూరు రెవిన్యూ డివిజనల్ అధికారి కె. వెంకటేశ్వర్లు, గూడూరు ఆర్డీఓ అరుణబాబు, ఆత్మకూరు ఆర్డీఓ ఎం.వి రమణ, కావలి ఆర్డీఓ ఐ.భక్తవత్సలరెడ్డితో పాటు రైల్వే శాఖ అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడాకారుల ఎంపికలు



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు ఈ నెల 8 నుంచి 28వ తేది వరకు జరగనున్న వాలీబాల్ రెసిడెన్షియల్ బాలుర శిక్షణ శిబిరంలో పాల్గొనబోయే వాలీబాల్ క్రీడాకారుల ఎంపికలు ఈ నెల 8న ఓజిలిలో జరిగాయి. డా. శివంతి ఆదిత్యన్ స్పోర్ట్స్ ఫౌండేషన్ స్టేడియంలో జరిగిన ఈ ఎంపికల్లో పాల్గొనేందుకు రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో ఎంతో మంది ప్రతిభావంతులైన 58 మంది క్రీడాకారులు విచ్చేశారు. వీరికి కె.వి రమణారావు, కోచ్ సాయి, ప్రముఖ వాలీబాల్ క్రీడాకారులు రజనీనాయక్, పవన్‌కుమార్, సతీష్‌కుమార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాలీబాల్ సంఘం కార్యదర్శి ఏ. రమణారావు ఒక కమిటీగా ఏర్పడి ఈ ఎంపికలు నిర్వహించారు. ప్రతిభ ప్రాతిపదికగా క్రీడాకారులను ఎంపికచేశారు.

## సిబ్బందిపై ఆగ్రహించిన తహశీల్దార్

ప్రజలంటే అలుసుగా ఉందా, దీర్ఘకాలంగా కార్యాలయం చుట్టూ తిప్పుకోవడం సరదాగా ఉందా, పద్ధతి మార్చుకుని విధిగా బాధ్యతలు చేపట్టకపోతే చర్యలు తీవ్రంగా ఉంటాయని తహశీల్దార్ వెంకటేశ్వర్లు సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సంఘటన గూడూరు తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం అర్జీదారుల సమక్షంలో చోటు చేసుకుంది. దీంతో అక్కడ వున్న ప్రజలు, అర్జీదారులు నిర్ఘాంతపోయారు. తహశీల్దార్ స్పందించిన తీరుపై సంతోషం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలు పరిష్కరించకుండా, పెండింగ్‌లో ఉంచి ఏమి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ అర్జీదారు కార్యాలయంలో జరుగుతున్న తిప్పలపై తహశీల్దార్‌కు మొరపెట్టుకోవడంతో సిబ్బందిని మందలించారు. ప్రజల సమస్యలకు మొదటి ప్రాధాన్యత లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.



ఈ నెల 23వ తేదీన నిర్వహించనున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయితీరాజ్ ఇంజనీర్ల అసోసియేషన్ 40వ వార్షికోత్సవ వాల్‌పోస్టర్‌ను ఈ నెల 7వ తేదీన విజయవాడలోని అసోసియేషన్ కార్యాలయంలో విడుదల చేస్తున్న అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ రియాజ్ అహ్మద్, ఇతర అసోసియేషన్ నాయకులు, ఇంజనీర్లు.

# రాహుల్ ప్రధాని అయ్యేదాకా నిద్ర లేదన్నారు!

### - రఘువీరారెడ్డి ఎద్దేవా



రాహుల్‌ను ప్రధానిని చేసేదాకా నిద్రపోమని ఈ జిల్లాకు చెందిన నాయకులు గతంలో ప్రతిజ్ఞ చేసారని, ఇప్పుడు చూస్తే వాళ్లు పార్టీలోనే లేకుండా పోయారని పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి ఆనం సోదరులను ఎద్దేవా చేస్తూ మాట్లాడారు. ఈనెల 10వతేదీన నెల్లూరులోని ఇందిరా భవన్‌లో జరిగిన కాంగ్రెస్‌పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రాహుల్‌ను ప్రధానిని చేస్తామన్న నాయకులు పత్తాలేకుండా పోయారని విమర్శించారు. రాబోయే ఎన్నికలలో రాహుల్‌గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త శ్రమించాలని పిలుపునిచ్చారు. రాహుల్‌గాంధీని జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నుకోవాల్సి వున్నందున బూత్‌కు 50మంది సభ్యులను చేర్పించాల్సి వుందన్నారు. సభ్యత్వ నమోదు పూర్తయిన వెంటనే ఎన్నికల ప్రక్రియ మొదలై అక్టోబర్ వరకు కొనసాగుతుందని, రాష్ట్ర ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా మాజీ కేంద్రమంత్రి మునియప్పను ఏఐసిసి నియమించిందన్నారు. కాంగ్రెస్ సభ్యత్వం నిఖార్సుగా ఉంటుందని, నారా లోకేష్ చేయించినట్లుగా ఓటర్ల లిస్టు ముందు పెట్టుకుని రాసుకోవడం ఉండదన్నారు. జిల్లాకు దుగరాజపట్నం పోర్టును రానీయకుండా కొన్ని శక్తులు అడ్డంపడుతున్నాయని, పోర్టు సాధన కోసం రాజీలేని పోరాటం చేస్తామన్నారు.

పీసీసీ అధ్యక్షులు పనబాక కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పీసీసీ నాయకులు సి.వి.శేషారెడ్డి, చేవూరు దేవకుమార్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పి.చెంచలబాబుయాదవ్, ఉడతా వెంకట్రావ్, రఘురామ్ ముదిరాజ్, పత్తి సీతారాంబాబు, శివాచారి, భవాని నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సింహపురి సమాచారం

# దుగరాజపట్నం ఎత్తేసినట్లే?



దాదాపు పదేళ్ళుగా నెల్లూరుజిల్లా ప్రజలను ఊరిస్తూవస్తున్న దుగరాజపట్నం పోర్టు అంశం ఎత్తిపోయినట్లే కనిపిస్తోంది. ఈ పోర్టు కోసం గత కొన్నేళ్ళుగా ఎన్నో ప్రయత్నాలు జరిగాయి. గత యూపిఏ ప్రభుత్వంలో రాష్ట్రంలో మూడు ప్రాంతాలను పోర్టు నిర్మాణానికి పరిశీలించి, చివరకు దుగరాజపట్నాన్ని ఎంపిక చేయడం తెలిసిందే! రాష్ట్ర విభజన బిల్లులో కూడా ఏపికి ఇచ్చిన హామీలలో దుగరాజపట్నాన్ని పొందుపరిచారు. 2014 ఎలక్షన్‌లకు ముందు తిరుపతి ఎంపిగా వున్న చింతామోహన్ ఈ పోర్టుకు హడావిడిగా శంకుస్థాపన చేయించాలని కూడా చూసారు. అయితే అది సాధ్యం కాలేదు. ఎన్డీఏ అధికారంలోకి వచ్చాక, ఈ పోర్టుపై మీనమేషాలు లెక్కిస్తూ వచ్చారు. ఈ పోర్టు ఇక్కడ కడితే వచ్చే లాభనష్టాలపై బేరీజు వేశారు. దుగరాజపట్నంకు సమీపంలోనే కృష్ణపట్నం పోర్టుతో పాటు చెన్నైలో రెండు పోర్టులు వుండడం, దీనికితోడు ఇస్రో, పర్యావరణ శాఖ అభ్యంతరాలు ఈ పోర్టుకు అడ్డంకిగా మారాయి. ఈ పోర్టు కట్టినా పెద్దగా ఆదాయం ఉండబోదని నీతిఅయోగ్ తేల్చిచెప్పింది. దీనిబదులు ఏపికి మరో రూపంలో ప్రయోజనం కల్పిస్తామని కేంద్రం చెప్పడంతో ఇక దుగరాజపట్నం పోర్టుకు తెరపడినట్లేనని భావించాల్సి వస్తోంది.

### వీఆర్ కళాశాల

## క్రీడాకారులకు అభినందన

విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం 2016–17 సంవత్సరానికి ప్రకటించిన క్రీడ ప్రతిభా అవార్డులు దక్కించుకున్న వీఆర్ కళాశాల క్రీడాకారులు 9మందిని సోమవారం కళాశాల ప్రాంగణంలో అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ సివిఎస్ భాస్కర్ మాట్లాడుతూ విఎస్‌యూ 40 క్రీడా ప్రతిభా పురస్కారాలు ప్రకటిస్తే, అందులో తమ కళాశాల విద్యార్థులు కె.శివాజీ, ఆర్.మురళి, ఎం.దిలీప్, పి.నాగలక్ష్మి, పి.కిరణ్మయి ఉన్నారన్నారు. వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అశోక్‌రావు, పి.డి రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## వేడుకగా పెంచలస్వామి తిరునాళ్ళు



రాపూరు మండలం పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. బుధవారం రాత్రి స్వామివారి రథోత్సవం కనుల పండువగా జరిగింది. ఉభయనాంచారులతో కలిసి స్వామి, కోన తిరువీధుల్లో ఊరేగారు. మంగళవారం స్వామి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. స్వామి కళ్యాణోత్సవం సందర్భంగా 60జంటలు వివాహంతో ఒక్కటయ్యాయి. వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, ఆలయ ఛైర్మెన్ తానంకి నానాజీలు స్వామి అమ్మవార్లకు తలంబ్రాలు సమర్పించగా, టిటిడి నుండి వచ్చిన అధికారులు పట్టువస్త్రాలు సమర్పించారు. కళ్యాణ అనంతరం స్వామి అమ్మవార్లకు పుష్పాభిషేకం నిర్వహించారు. ఆలయ ఇఓ రవీంద్రరెడ్డి ఉత్సవాలను పర్యవేక్షించారు.



ఈ నెల 7న గూడూరు అల్లూరు ఆదిశేషారెడ్డి స్టేడియంలో క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్, కనుమూరు హరిచంద్రారెడ్డి, కె.మునిగిరీష్, నారాయణ, జిఎం విజయభాస్కర్‌రెడ్డి, ఆర్‌డిఓ అరుణ్‌బాబు తదితరులు

# కల్యాణ వైభవం...!



క్లాసిక్ గ్రాఫిక్స్ అధినేత పోలంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి - లక్ష్మీప్రసన్నల కుమార్తె చోష్మిత - మల్లిఖార్జున్‌రెడ్డి (బుచ్చిరెడ్డిపాలెం మండలం పెనుబల్లి గ్రామ వాస్తవ్యులు దువ్వూరు శివకుమార్‌రెడ్డి - విజయమ్మల కుమారుడు)ల కల్యాణం ఈ నెల 7వ తేదీ నెల్లూరు మాగుంట లే అవుట్‌లోని సిపిఆర్ కళ్యాణ మండపం నందు వైభవంగా జరిగింది. నూతన జంటకు 'లాయర్' శుభాభినందనలు.

# ఆవాసం ఛైర్మెన్‌గా వెంకయ్య



***ఓ పక్క షార్ నుండి వదిలిన జిఎస్ఎల్‌వి-ఎఫ్09 రాకెట్ అంతరిక్షంలో విజయకేతనం ఎగురవేసింది. అదే సమయంలో నెల్లూరుజిల్లా నుండే వదిలిన మరో రాజకీయ రాకెట్ ఐక్యరాజ్యసమితిలో అంతర్జాతీయ అత్యున్నత పదవిని చేపట్టి నెల్లూరుజిల్లా కీర్తి పతాకను అంతర్జాతీయ వేదికపై రెపరెపలాడించింది. ఆ రాజకీయ రాకెట్ పేరే యం.వెంకయ్యనాయుడు.***

నెల్లూరుజిల్లా వెంకటాచలం మండలంలోని ఓ మారుమూల గ్రామం చౌటపాలెంకు చెందిన వెంకయ్యనాయుడు ఒకే జెండా, ఒకే అజెండా సిద్ధాంతానికి కట్టుబడి బీజేపీ కార్యకర్త నుండి కేంద్రమంత్రి దాకా అంచెలంచెలుగా ఎదిగి, ఈరోజు ఐక్యరాజ్య సమితి ఆవాస పాలక మండలి అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. కెన్యాలోని నైరోబిలో ఈ నెల 8వ తేదీన జరిగిన ఆవాస పాలక మండలి సమావేశంలో ఆయనను అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆవాస పాలక మండలి అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన భారతీయులలో వెంకయ్యనాయుడు మూడోవారు. మాజీఅధ్యక్షుడు మైఖేల్ మ్లియిర్ నుండి ఆయన బాధ్యతలు తీసుకున్నారు. 58 దేశాల ప్రతినిధులు గల ఈ మండలిలో ఆసియా పసిఫిక్ సభ్య దేశాలన్నీ వెంకయ్య పేరును ప్రతిపాదించగా, మిగతా దేశాలు కూడా మద్దతు పలికాయి. ఐక్యరాజ్య సమితి ఆవాస 26వ పాలకమండలి సమావేశానికి అధ్యక్షుడిగా ఎన్నికైన వెంకయ్యను ట్విట్టర్‌లో ప్రధాని నరేంద్ర మోడీ అభినందించారు.

ఐక్యరాజ్య సమితి ఆశయాలకు అనుగుణంగా, నూతన ఎజెండా అమలుపై దృష్టి సారించి చేపట్టిన బాధ్యతలను సమర్ధవంతంగా నెరవేరుస్తానని ఈ సందర్భంగా వెంకయ్య చెప్పారు. ఐక్యరాజ్య సమితిలో అత్యున్నత పదవిని చేపట్టి భారతీయుడిగా దేశానికి, నెల్లూరీయుడిగా నెల్లూరోళ్లకు గర్వకారణంగా నిలిచిన వెంకయ్యకు 'లాయర్' అభినందనలు.

• మాగుంట లే అవుట్‌లో...

# కమ్మని రుచులతో 'జోష్'




నెల్లూరు మాగుంట లే అవుట్‌లో ఎస్‌ఆర్‌కె స్కూల్ ఎదురుగా ఆకర్షణీయంగా ఏర్పాటు చేసిన ఫుడ్‌కోర్ట్ జోష్ బేక్ అండ్ చాట్స్‌ను 10వ తేదీ నెల్లూరు గ్రామీణ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, 'లాయర్' వారపత్రిక సంపాదకులు తుంగా శివప్రభాత్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి క్వాలిటీ ఫుడ్‌కోర్టులు నగరంలో ఎంతైనా అవసరమన్నారు. ఆహార పదార్థాలు నాణ్యంగా, ఆరోగ్యప్రదంగా వుంటే ప్రజలు ఆదరిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకులు టి.కృష్ణారెడ్డి, రెయిన్‌బో స్కూల్ అధినేత సుబ్రహ్మణ్యం, డాక్టర్ ఫార్మసీ డైరక్టర్ డాక్టర్ చలమయ్యనాయుడు, జోష్ అధినేత వై.వెంకటేశ్వర్లు, అంతర్జాతీయ యోగా క్రీడాకారిణి వై.జోష్ణవి పాల్గొన్నారు.

## టిఎస్ఆర్ చొరవతో...

# రెడ్‌క్రాస్ క్యాన్సర్ ఆసుపత్రిని దత్తత తీసుకున్న హోమీ బాబా సెంటర్



నెల్లూరు రెడ్‌క్రాస్ క్యాన్సర్ ఆసుపత్రిని దేశంలోనే అత్యుత్తమమైన అటామిక్ ఎనర్జీ కమిషన్ హోమీబాబా సెంటర్ దత్తత తీసుకుందని ఆసుపత్రి దాత దొడ్ల వరదారెడ్డి తెలిపారు. మంగళవారం నెల్లూరు పొదలకూరురోడ్డులోని క్యాన్సర్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ మాజీ సభ్యుడు డాక్టర్ తిక్కవరపు సుబ్బరామిరెడ్డి కృషితో ఈ దత్తత జరిగిందని తెలిపారు. రూ.406 కోట్లతో విశాఖపట్నంలో హోమీబాబా క్యాన్సర్ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నారని, తొలిదశ సెప్టెంబర్ 2017 నాటికి పూర్తవుతుందన్నారు. దీనికి అనుబంధంగా రూ.50కోట్ల అంచనాతో అన్నిరకాల వైద్య పరికరాలు, నిర్మాణాలు, వైద్య నిపుణులతో నెల్లూరు రెడ్‌క్రాస్ క్యాన్సర్ ఆసుపత్రి అంతర్జాతీయ స్థాయి వైద్యసేవలు అందిస్తుందని తెలియజేశారు. టి.సుబ్బరామిరెడ్డి రూ. 9కోట్ల వ్యయంతో అత్యాధునిక రేడియోథెరపి పరికరాన్ని కూడా త్వరలో ఈ ఆసుపత్రికి అందజేస్తారని తెలిపారు. దీనివల్ల నెల్లూరుజిల్లాకే కాకుండా చుట్టుపక్కల జిల్లాలకు ఇది అందుబాటులోకి వస్తుందన్నారు. ఈ సమావేశంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి ఛైర్మెన్ డా॥ ఎ.వి.సుబ్రహ్మణ్యం, వైస్‌ఛైర్మెన్ ఎల్.వి.నరసారెడ్డి, కోశాధికారి మోహన్‌లాల్‌జైన్, డైరెక్టర్ ఇన్‌ఛార్జ్ డా॥ టి.లక్ష్మి పాల్గొన్నారు.

# పెద్దాయనకు నివాళులు



నెల్లూరులోని ఇందిరాభవన్‌లో మాజీముఖ్యమంత్రి దివంగత నేత నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి మూడవ వర్ధంతిని నేదురుమల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డిసిసి అధ్యక్షుడు పనబాక కృష్ణయ్య మాట్లాడుతూ నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్న నేదురుమల్లి కాంగ్రెస్‌కు వీరసైనికుడిగా చివరివరకూ వుంటూ వచ్చారన్నారు. శాసనసభ, శాసనమండలి, పార్లమెంటు, రాజ్యసభ అన్ని చట్టసభల్లో ప్రాతినిధ్యం వహించిన ఘనత నేదురుమల్లిదేనన్నారు. కాంగ్రెస్ నాయకులు సి.వి.శేషారెడ్డి, దేవకుమార్‌రెడ్డి, చెంచలబాబు యాదవ్, రఘురామ్ ముదిరాజ్, ఉడతా వెంకట్రావు, పత్తి సీతారాంబాబు, ఎల్.సురేష్‌బాబు, భవానీ నాగేంద్రప్రసాద్, బాలసుధాకర్, జమాలుద్దీన్, ఏడుకొండలు పాల్గొన్నారు.

ఇస్కాన్‌లో వేడుకగా...

# నరసింహ జయంతి



ఈ నెల 9వ తేదీ నెల్లూరు ఇస్కాన్‌రోడ్డులోని ఇస్కాన్ మందిరంలో నరసింహ జయంతిని వేడుకగా నిర్వహించారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామికి అభిషేకములు, నరసింహ స్తోత్రాలు, స్తుతులు, నరసింహావతారం, భక్తప్రహ్లాదుని చరిత్ర వివరించడం, హారతి, కీర్తనలు వంటి కార్యక్రమాలు నిర్వహించారు. 108 వంటకాలతో స్వామికి నైవేద్యం నివేదించారు. ఇస్కాన్ మందిరం ప్రతినిధి డాక్టర్ సుఖదేవస్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు పెద్దసంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

# అరుణమ్మ స్మారకంగా అన్నదానం



ఈ నెల 10వ తేదీన జిల్లా మహిళా కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు శ్రీమతి పందిళ్ళపల్లి అరుణమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా నెల్లూరు కొండాయపాలెంరోడ్డులోని జనహిత వాత్సల్య ఆశ్రమ పాఠశాలలో అన్నదానం నిర్వహించారు. అరుణమ్మ భర్త, విఆర్‌సి వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పందిళ్ళపల్లి పట్టాభిరామిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహక కమిటి గౌరవాధ్యక్షులు సామంతు గోపాల్‌రెడ్డి, పాఠశాల హాస్టల్ వార్డన్ మాధవరావు, స్వర్గీయ అరుణమ్మ తనయుడు పందిళ్ళపల్లి హేమంత్‌రెడ్డిలు పాల్గొన్నారు.




## 'ప్రభా'తం

# రాత మారని అన్నదాత

ప్రభుత్వాలెన్ని మారుతున్నా రైతన్నల తలరాతలు మాత్రం మారడం లేదు. ఒకవైపు పేదరికం, మరోవైపు దళారుల-వ్యాపారుల మాయాజాలం, .ఇంకో వైపు ప్రకృతి విపత్తులు..గిట్టుబాటు ధరలు లేకపోవడం.. ఇలా అష్టకష్టాల్లో రైతులు నిత్యం బాధపడుతూనే వున్నారు. ఇకనైనా ప్రభుత్వాలు కళ్ళు తెరవాలి. రైతన్నల సమస్యలను తీర్చేందుకు వెంటనే సమాయత్తం కావాలి. దేశానికి వెన్నెముక అయిన రైతు కలకాలం హాయిగా వుండేలా చూడాలి. ఏనాటికైనా 'రైతే రాజు' అనిపించేలా సగర్వంగా చాటాలి.

ప్రభుత్వాలు ఎన్ని మారుతున్నా దేశానికి అన్నం పెట్టే అన్నదాతలైన రైతన్నల తలరాతలు మాత్రం మారడం లేదు. దేశం గతంలో కంటే ఇప్పుడు మరింత అభివృద్ధి పథంలో పురోగమిస్తున్నా, వ్యవసాయ రంగం మాత్రం నానాటికీ వెనుకబడిపోతూనే వుంది. కారణం ఏమిటన్నది అందరికీ తెలిసిందే. రైతన్నల సమస్యలను ఎవరు పట్టించుకుంటున్నారు కనుక! పండించిన పంటకు తగ్గ గిట్టుబాటు ధర లేక, ఆరుగాలం కష్టించి చెమటోడ్చి పండించిన పంటను అతి తక్కువ ధరకే అమ్మేసుకుని కన్నీళ్ళతో ఇంటికి చేరుకుంటున్నాడు రైతు. ఇది ఏ ఒక్క గ్రామంలోనో కాదు, దేశవ్యాప్తంగా అన్ని చోట్ల వున్న దుర్గతి. అయినా పట్టించుకునేదెవరు?... వ్యవసాయ రంగానికి సంబంధించిన సమస్యలు అనేకం వుంటున్నాయి.. అయినా తీర్చేదెవరు?..

సేద్యం అన్నది ఆషామాషీ వ్యవహారం కాదు. దుక్కి దున్నాలి, విత్తనాలు చల్లాలి, ఎరువులు వేయాలి, సాగునీరు పుష్కలంగా వుండాలి, పురుగుమందులు అందుబాటులో వుండాలి..పరిస్థితులన్నీ అనుకూలించి ఆ పంటలు పండాలి. అన్నిటికీ మించి పండించిన పంటకు గిట్టుబాటు ధర వుండాలి. దేశానికి అన్నం పెట్టే రైతు నాలుగు మెతుకులు తినాలంటే గిట్టుబాటు ధర వుంటేనే సాధ్యం. అయినా, అది నేటికీ గగన కుసుమంగానే వుంది. వ్యవసాయరంగంలో ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు వచ్చినా, అధునాతన యంత్రసామగ్రి అందుబాటులోకి వచ్చినా పంటచేలో నీళ్ళులేక, అదునుకు పదునైన వర్షాలు లేక ఎదిగొచ్చిన పంట నిలువునా ఎండిపోతుంటే రైతు ఎంత బాధ పడతాడో.. అ బాధ పడేవారికే తెలుస్తుంది. ఒక్కోసారి పంటలకు పుష్కలంగా నీరుందని సంతోషిస్తున్న తరుణంలో అకాల వర్షాలు ముంచుకొచ్చి పంటలను కళ్ళముందే నిలువునా ముంచేస్తుంటే.. ఆ బాధ కష్టపడ్డ రైతు గుండెకే తెలుస్తుంది. కరువొచ్చినా, వరదొచ్చినా ముందుగా బాధపడేది రైతన్నే. వాన రాకున్నా, కుండపోతగా కురిసినా హడలిపోయేది అన్నదాతే. వరి రైతులు, పండ్ల రైతులు, ఆకుతోటల రైతులు..చెరుకు రైతులు, మిర్చి రైతులు, పత్తిరైతులు ఇలా అనేక రకాల పంటలు సాగుచేసుకుంటున్న రైతులు సేద్యంలో బాగా అనుభవం వున్నవారే అయినప్పటికీ, ప్రకృతి ప్రకోపాలకు గురవడం వల్లనో, లేక గిట్టుబాటు ధర లేకపోవడం వల్లనో.. ఇతరత్రా కారణాల వల్లనో ప్రతి ఏటా సమస్యల సుడిగుండంలో పడిపోతూనే వున్నారు. దిక్కుతోచక కొంతమంది రోడ్లెక్కి ఆందోళనల బాట పడుతున్నారు.

అసలు, దేశ ఆర్థికవ్యవస్థకు ఇరుసు వంటి వ్యవసాయరంగం నానాటికీ కుదేలైపోతున్నా పాలకులు పట్టించుకున్నట్లు వుంటూనే పట్టించుకోకపోవడమే విచారకరం. ఇదే అదనుగా తీసుకుని దళారులు, వ్యాపారులు గ్రామీణ రైతాంగాన్ని పూర్తిస్థాయిలో ఉపయోగించుకుని రైతులనుంచి అందినంతా దోచుకుంటున్నారు. మనదేశంలో వ్యవసాయదారుల కుటుంబానికి సగటు రాబడి కేవలం ఆరున్నరవేయి కంటే మించడం లేదని ఒకవైపు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. కుటుంబమంతా రోజంతా కష్టపడి పనిచేసినా సగటున వచ్చే రాబడి ఇంతే. మరి, ఇంత కొద్దిమొత్తంతో సగటు రైతు కుటుంబం ఏమి తినాలి?.. ఎలా బతకాలి?.. ఇంకా చదువులు, వైద్యం, ఇతరత్రా ఖర్చులను ఎలా భరాయించాలి?..ఇవన్నీ ప్రభుత్వాలు బాగా ఆలోచించాల్సిన విషయాలు. పంటలకు సాగునీరు లేక అనేక ప్రాంతాల్లో రైతులు ఆకాశం కేసి ఎన్నాళ్ళని నిరీక్షించాలి?.. పంటలు పండక చేసిన అప్పులు ఎలా తీర్చాలి?..ఇలా అన్నదాతల జీవితాలకు అన్నీ సమాధానం లేని ప్రశ్నలే.

ఒకవైపు పేదరికం, మరోవైపు దళారుల మాయాజాలం, వ్యాపారుల ఇంద్రజాలం.. ఇంకోవైపు ప్రకృతి విపత్తులు.. నాల్గో వైపు గిట్టుబాటు ధరలు లేకపోవడం ఇలా నాలుగువైపులా నాలుగురకాల గండాలుంటే, రైతు బతుకులు ఈ కష్టాల సుడిగుండాల్లోంచి ఎలా బయట పడాలి?.. రేయింబవళ్ళు శ్రమించినా పెట్టిన పెట్టుబడే చేతికి రాకపోతుంటే ఇలాంటి సేద్యం ఎంతకాలం చేయగలమనే నిరాశ రైతులను ఆవరిస్తోంది.. రైతుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో రకాల పథకాలు ప్రవేశపెట్టినా క్షేత్రస్థాయిలో ఆ పథకాలు అసలైన లబ్దిదారులకు చేరుతున్నాయో లేదో ఎవరు పట్టించుకుంటున్నారు?.. అయినా, మనదేశంలో రైతులు ఎవరినీ యాచించరు. తాము పదుగురికీ అన్నం పెట్టేవారే కానీ, ఒకరిని అన్నం పెట్టమని అర్థించరు. అలాంటి ధీరగుణం.. ఔదార్యగుణం మన రైతన్నల సొత్తు. మట్టిని నమ్ముకుని నిత్యం కష్టపడి బతుకుతూ, పదిమందినీ బతికిస్తూ సగర్వంగా జీవించే మన రైతన్నలు.. రైతు కుటుంబాలే మన దేశానికి అసలైన జీవగర్రలు. అలాంటి రైతుల క్షేమంగా వుండాలి. నకిలీ విత్తనాలు, కల్తీ ఎరువులు, ప్రకృతి విపత్తులు, మార్కెట్లో మాయాజాలాలు అన్నీ అన్నదాతలపైనే విరుచుకుపడుతుంటే.. ఎన్నని తట్టుకోగలడు రైతన్న. ఇక ఏమీచేయలేని అసహాయస్థితిలో అప్పులు తీర్చలేక, కుటుంబాలను పోషించుకోలేక అనేకమంది రైతులు బలవన్మరణాలకు సైతం పాల్పడుతుండడం ఎంత బాధాకరం!.. ఇకనైనా ఈ దుస్థితి మారాలి. ప్రభుత్వాలు కళ్ళు తెరవాలి. రైతుల కన్నీళ్ళు తుడవాలి. అందరికీ అన్నం పెట్టే అన్నదాతలు కలకాలం హాయిగా వుండేలా చూడాలి. రైతన్నలు ఎంత హాయిగా వుంటే దేశం అంతగా సంతోషంతో కళకళలాడుతుందని గుర్తుంచుకోవాలి. పంటలకు వనరుల కల్పన, ఆర్థిక చేయూత, గిట్టుబాటు ధరతో పాటు ఆయాప్రాంతాల్లో రైతుల సమస్యలను ప్రభుత్వాలు సత్వరం పరిశీలించి పరిష్కరించాలి. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు, మేధావులు, శాస్త్రవేత్తలు, రైతు ప్రతినిధులు అందరూ కలసి రైతుల సమస్యల పరిష్కారానికి ఒక బృహత్తరమైన కార్యాచరణ పథకాన్ని ఆలోచించి అమలు చేయాల్సిన తరుణం ఇదే. ఏదేమైనా సరే, దేశానికి వెన్నెముక అయిన రైతాంగాన్ని అన్నివిధాలా ఆదుకోవాలి. 'రైతే రాజు'అన్నది కేవలం నినాదంగా కాక..అది ఏనాటికీ చెదరని వాస్తవంగా..సగర్వంగా చాటుకోవాలి.



## 14న బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక

ఏపి బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య, తెలుగు బ్రాహ్మణ వివాహ సమాచార కేంద్రాల అసోసియేషన్, బ్రాహ్మణ ఉచిత వివాహ సమాచార కేంద్రం ఆధ్వర్యంలో ఈనెల 14వతేదీ నెల్లూరు స్టోన్‌హౌస్‌పేటలోని సుమంగళి కళ్యాణ మండపంలో రాష్ట్ర స్థాయి బ్రాహ్మణ వివాహ పరిచయ వేదికను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆదివారం విలేకర్ల సమావేశంలో వధూవరుల సమాచారంతో రూపొందించిన పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య అధ్యక్షులు వెల్లంచేటి చంద్రమౌళి, తెలుగు బ్రాహ్మణ వివాహ సమాచార కేంద్రం నిర్వాహకులు మంచెళ్ల కామేశ్వరప్రసాద్, తెలుగు బ్రాహ్మణ వివాహ సమాచార కేంద్రాల అసోసియేషన్ ఆర్గనైజర్ జి.వి.శివనారాయణ పాల్గొన్నారు.

## సంయుక్త సేవా సంస్థ అన్నదానం



నెల్లూరులోని సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 8న తుఫాన్‌నగర్, జంగాల బజార్‌లో నివాసం వుంటున్న ఎస్‌కె ఖాదర్‌బీ తన పుట్టినరోజు సందర్భంగా బుడంగుంట గిరిజనకాలనీలో నిరుపేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## జయహో జీశాట్-9



నెల్లూరుజిల్లాలోని షార్ కేంద్రం నుండి ఇస్రో నిర్వహించిన జీశాట్-9 ఉపగ్రహం విజయవంతంగా నింగిలోకి దూసుకెళ్లిన సందర్భంగా ఇస్రో శాస్త్రవేత్తలను భారతీయ వైజ్ఞానిక సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య ఆదిత్య ఒక ప్రకటనలో అభినందించారు. ఈ ఉపగ్రహం పాకిస్థాన్ మినహా సార్క్ దేశాల సమాచార వ్యవస్థకు ఉపయోగపడనున్నదని, పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన జీశాట్-9 మన దేశానికే గర్వకారణమన్నారు. భవిష్యత్తులో కూడా స్వదేశీ పరిజ్ఞానంతో ఉపగ్రహాలను ప్రయోగించి ప్రపంచంలో అగ్రగణ్య దేశంగా ఉండాలని భారతీయ వైజ్ఞానిక సంఘ కోరుకుంటుందని, ఇందుకు కారకులైన శాస్త్రవేత్తలకు జేజేలు పలుకుతున్నామన్నారు.

## 15 నుండి
## ఏపిఇజెఎ సభ్యత్వ కార్యక్రమం

ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అండ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్(ఏపిఇజెఎ) అధ్యక్షుడు పొన్నపూడి తాతారావు ఆధ్వర్యంలో నెల్లూరుజిల్లా కమిటి సమావేశం సోమవారం జరిగింది. ఈ నెల 15 నుండి 20వ తేదీ వరకు నెల్లూరు చాకలివీధిలోని సాగరతీరం పత్రిక కార్యాలయంలో సభ్యత్వ కార్యక్రమం ఉదయం 11గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు జరుగుతుందని అసోసియేషన్ అధ్యక్షకార్యదర్శులు పొన్నపూడి తాతారావు, ఉడతా రామకృష్ణలు ఒక ప్రకటనలో తెలిపారు.




## ఇంత నీచానికి దిగజారాలా?

స్వర్గీయ వై.యస్.రాజశేఖరరెడ్డి మోచేతినీళ్ళు తాగి, ఆయన రాజకీయ భిక్షతో పదవులు పొందిన ఆనం సోదరులు ఇప్పుడు నీతి, విలువలు మరచి ఆయన కుటుంబంపైనే నీచాతినీచంగా విమర్శలు చేయడం చూస్తుంటే వీళ్లకు ఆత్మాభిమానం లేదా అనిపిస్తోంది. చంద్రబాబు ఇస్తాడో ఇవ్వడో తెలియని బోడి ఎమ్మెల్సీ పదవి కోసం ఆనం వివేకానందరెడ్డి, ఆనం రామనారాయణరెడ్డిలు ఇంతగా దిగజారిపోవాలా? చంద్రబాబుకు ఇంతగా దాసోహం కావాల్నా అనిపిస్తుంది. వై.యస్. దగ్గర ఆనం సోదరులకు ఎలాంటి ప్రాధాన్యత లభించిందో ఇప్పటివారందరికీ తెలుసు. నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి వంటి నాయకుడిని కాదని నెల్లూరుజిల్లా కాంగ్రెస్‌పార్టీలో ఆనం బ్రదర్స్‌కు పెద్దపీట వేసాడు వై.యస్. ఆ విశ్వాసాన్ని కూడా మరచిపోయి ప్రవర్తిస్తున్నారు ఆనం సోదరులు. విలువలకంటే పదవులే ముఖ్యమనుకుంటున్నారు.

**- ఎస్‌ఎం బషీర్, నెల్లూరు.**

## ఆన్‌లైన్ లోపభూయిష్టం

ఎంసెట్ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఆన్‌లైన్ పరీక్షా విధానం లోపభూయిష్టంగా వుంది. కంప్యూటర్ల వాడకంలో మేము ముందున్నామని చెప్పుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆన్‌లైన్ పరీక్షను నిర్వహించినట్లుంది గాని, విద్యార్థులకు ఇంకే విధంగానూ ప్రయోజనకరంగా లేదు. విద్యార్థులకు వివిధ రకాలుగా పేపర్లివ్వడం, పేపర్ కొందరికి కష్టంగానూ, మరికొందరికి సులభంగానూ ఉండడం వల్ల ఫలితాలలోనూ తేడాలుంటున్నాయి. ఎంసెట్‌కు పాత పరీక్ష విధానమే మేలు.

***తూపిలి గాయత్రి, నెల్లూరు.***

## శెభాష్ రాజమౌళి

భారత చలనచిత్ర రంగంలో ఇంతవరకు బాలీవుడ్‌దే అగ్రస్థానంగా ఉండేది. కాని ఓ తెలుగు దర్శకుడు రాజమౌళి ఆ పెత్తనాన్ని చిత్తు చేశాడు. బాహుబలి-2తో బాలీవుడ్ చిత్రాల రికార్డులన్నీ తుడిచిపెట్టుకుపోయాయి. బాహుబలి-2 వెయ్యికోట్ల కలెక్షన్ రికార్డును అధిగమించింది. ఇది దర్శకుడు రాజమౌళి అపూర్వసృష్టి. తెలుగు దర్శకుడి ప్రతిభకు నిదర్శనం. హాలీవుడ్ సినీ ప్రముఖులు సైతం రాజమౌళి ప్రతిభకు జేజేలు పలుకుతున్నారు.

**- సి.వంశీ, నెల్లూరు.**



## హద్దులు మీరిన నేతలు

# కోటలు దాటిన మాటలు

***నోరు మంచిదైతే ఊరు మంచిదవుతుంది. పేరు నిలబడుతుంది. అదే నోరు హద్దు దాటితే దశాబ్దాల చరిత్ర కాదు, శతాబ్దాల చరిత్రకల వాళ్ళు కూడా చరిత్రగర్భంలో కలిసిపోతారు. మాట, మన్నన రాజకీయ నాయకులకు చాలా అవసరం. ప్రజలలో వారి ఔన్నత్యాన్ని పెంచేది కూడా మాటతీరే! కాలు జారితే తీసుకోవచ్చు గాని, నోరు జారితే తీసుకోలేమనే సామెత వుంది కదా!***

ఇలా అతిగా నోరు జారే ఒకప్పుడు తమ ముందు కూర్చోవడానికే భయపడ్డ చిన్నాచితకా నాయకుల చేత కూడా నానా మాటలు అనిపించుకుంటున్నారు ఆనం సోదరులు. ముఖ్యంగా ఈ వయసులో ఆనం వివేకానందరెడ్డి ప్రతిపక్ష నేత జగన్‌పై చేస్తున్న విమర్శలు చాలా అతిగా వుంటున్నాయి. ఆపై నలుగురి చేత నాలుగు అనిపించుకుంటున్నాడు. ఎవరి మెహర్బానీ కోసం వివేకా జగన్‌పై ఇంతగా విరుచుకుపడుతున్నాడో అర్ధం కావడం లేదు. జగన్‌పై వ్యక్తిగత దూషణలకు దిగితే సీఎం పదవి రాదు, మంత్రి పదవి ఇవ్వరు. ఇస్తామన్న ఎమ్మెల్సీ పదవి మీద కూడా గ్యారంటీ లేదు. మరెందుకు జగన్‌ను అంతగా ఆడిపోసుకోవాలి. కరుడుగట్టిన తెలుగుదేశం నాయకులు కూడా జగన్‌ను తిట్టనంతగా ఈయన ఎందుకు తిట్టాలి. జగన్‌తో పడకపోతే దూరంగా ఉండొచ్చు, లేదా రాజకీయ అవసరాల కోసం రాజకీయ కోణంలోనే విమర్శలు చేయొచ్చు. కాని జుగుప్సాకరమైన విమర్శలేంటి..? జగన్ పగలు రైతు దీక్ష చేస్తాడు.. రాత్రి మందు కొట్టి గుడ్డలిప్పుకుని పడుకుంటాడు... ఇవి విమర్శలా? విజ్ఞత ఉండేవాళ్ళు మాట్లాడే మాటలేనా ఇవి! కాంగ్రెస్‌లో వున్నప్పుడు ముఖ్యమంత్రి పదవిని ఆశించి వివేకా, రామనారాయణరెడ్డిలిద్దరు కూడా జగన్‌పై తీవ్రస్థాయిలో రెచ్చిపోయారు. జగన్‌ను నరరూప రాక్షసుడన్నారు. ఇలాంటి కొడుకు ఎవరికీ ఉండకూడదన్నారు. ఉరి తీయాలన్నారు. వీళ్ళ ఆస్తులన్నీ ఏం కొల్లగొట్టాడని జగన్‌ను ఉరితీయాలి? జగన్‌కు ఆనం సోదరులకు మధ్య ఎటువంటి రాజకీయ వైరం లేదు. వై.యస్. హయాంలో వీళ్ల ప్రాబల్యానికి జగన్ ఎప్పుడూ అడ్డుపడింది కూడా లేదు. మరి అతని మీద ఉరితీయాలనేంత కక్షను వీళ్ళు ఎందుకు పెంచుకున్నారో ఎవరికీ అర్ధం కాదు. కాంగ్రెస్‌లోనే కాదు తెలుగుదేశంలో చేరాక కూడా చంద్రబాబు ఇస్తాడో లేదో తెలియని ముష్టి పదవి కోసం జగన్‌పై మళ్ళీ వ్యక్తిగత విమర్శలతో రెచ్చిపోతున్నారు. వివేకా, రామనారాయణరెడ్డిలది మూడు దశాబ్దాల పైబడిన రాజకీయ చరిత్ర. ఇంతకాలం ఏ పార్టీలో వున్నా

(మిగతా 11వ పేజీలో)

- **సార్క్ దేశాలకు కానుక**


# అంతరిక్షంలో స్నేహగీతిక



***సార్క్ దేశాల కోసం ఓ ఉపగ్రహాన్ని పంపాలన్న ప్రధాని నరేంద్ర మోడీ కోరికను భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ నెరవేర్చింది. దౌత్య సంబంధాల మెరుగు కోసం మోడీ చేస్తున్న కృషికి తమవంతు సహకారం అందించింది. దక్షిణ ఆసియా దేశాలకు సమాచార, సాంకేతిక రంగాలలో అండగా నిలిచేందుకు భారత్ కానుకగా ఇచ్చిన 'సాస్' ఉపగ్రహ ప్రయోగం విజయవంతమై అంతరిక్షంలో సరికొత్త స్నేహగీతికను ఆవిష్కరించింది.***

ఈ నెల 5వ తేదీ సాయంత్రం 4.57గంటలకు నెల్లూరుజిల్లా శ్రీహరికోటలోని సతీష్‌ధావన్ అంతరిక్ష ప్రయోగ కేంద్రం(షార్ సెంటర్) రెండో లాంచ్ ప్యాడ్ నుండి ప్రయోగించిన జిఎస్‌ఎల్‌వి-ఎఫ్09 విజయ వంతమైంది. 18 నిముషాలలోనే ప్రయోగం పూర్తయ్యి జిశాట్-9 ఉపగ్రహాన్ని నిర్ణీత కక్ష్యలో ప్రవేశపెట్టింది.

దక్షిణాసియాలోని ఆఫ్ఘనిస్థాన్, బూటాన్, బంగ్లాదేశ్, నేపాల్, శ్రీలంక, మాల్దీవులకు ఈ ఉపగ్రహం ద్వారా కమ్యూనికేషన్ టెలిఎడ్యుకేషన్, టెలిమెడిసిన్, డిటిహెచ్ వంటి సేవలు అందుతాయి. ప్రకృతి విపత్తులకు సంబంధించిన సమాచారాన్ని కూడా ఆయా దేశాలకు చేరవేస్తుంది. ఈ ఉపగ్రహంలో 12కెయూబాండ్ ట్రాన్స్‌పాండర్‌లను ఏర్పాటు చేయగా ఒక్కో దేశం ఒక్కో ట్రాన్స్‌పాండర్‌ను ఉపయోగించుకోనుంది. 350కోట్ల ఖర్చుతో ప్రయోగించిన ఈ ఉపగ్రహం 12ఏళ్ల పాటు సార్క్ దేశాలకు సేవలందించనుంది.



దక్షిణ ఆసియాలో మిగిలిన ఏ దేశానికి సొంతంగా ఉపగ్రహాలను పంపే సామర్థ్యం లేదు. ప్రధానిగా తన ప్రమాణస్వీకారానికి సార్క్ దేశాల అధినేతలను ఆహ్వానించిన మోడీ, ఆ తర్వాత వారి కోసం ఉపగ్రహ సేవలను కానుకగా అందించాలనుకున్నారు. పాకిస్థాన్ మాత్రం తమ దేశ రహస్యాలు భారత్‌కు తెలిసిపోతాయని భయపడి ఈ ప్రాజెక్ట్ నుండి తప్పుకోగా మిగిలిన ఏడు దేశాలు భారత్ స్నేహపూరిత కానుకను అందు కోవడానికి సిద్ధపడ్డాయి.


**N.B.K.R. INSTITUTE OF SCIENCE AND TECHNOLOGY**
**(AUTONOMOUS)**
Estd: 1979
Affiliated to JNTUA, Anantapuramu
Vidyanagar, S.P.S.R. Nellore Dt. Phone : 08624 – 228247, www.nbkrist.org

**INFORMATION CENTRES**

**NELLORE**
CHANDRA REDDY DEGREE COLLEGE
(Near VRC – 9441443136, 9492431985)
LLF SCHOOL
(Vedayapalem – 9490250405, 9985189413)
VEDAVYASA SCHOOL
(Magunta Layout – 9492431985, 9866303652)

**GUDUR**
SWARNANDRA BHARATHI JR COLLEGE
(9491170916, 9848715781)

**NAIDUPETA**
SARI VEMA JR COLLEGE
(9491351267, 9966692406)

**SULLURUPETA**
SRI SATHYAM JR COLLEGE
(9490096093, 9441567698)

**VENKATAGIRI**
ESS DEGREE COLLEGE
(9963233414, 9866974506)

EAMCET CODE
**NBKR**

FOR ADMISSIONS
**9441572755**

**COURSES OFFERED**
- MECHANICAL
- CIVIL
- ECE
- EEE
- CSE
- IT



NEDURUMALLI RAMKUMAR
CORRESPONDENT

● కోటంరెడ్డి కృషికి ఫలితం

# బుజబుజనెల్లూరుకు సర్వీస్‌రోడ్డు



రోడ్డు ప్రమాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిన బుజబుజనెల్లూరు జాతీయ రహదారి ప్రాంతంలో సర్వీస్‌రోడ్డు ఏర్పాటుకు కేంద్రప్రభుత్వం జి.ఓ జారీ చేసింది. దీంతో ఈ ప్రాంతవాసులు ఆనందభరితు లవుతున్నారు. నెల్లూరు నగరం ట్రంక్‌రోడ్డు జాతీయ రహదారిలో కలిసే చోట నుండి బుజబుజనెల్లూరు ప్రాంతం మొదటి భాగం వరకు సర్వీస్‌రోడ్డు లేదు. నెల్లూరులో నుండి బుజబుజనెల్లూరులోకి వాహనాలలో వెళ్లే వాళ్ళు చుట్టూ తిరుక్కుని పోలేక రాంగ్‌రూట్‌లో హైవే మీదనే పోతున్నారు. దీంతో అత్యంత వేగంగా వచ్చే వాహనాల వల్ల పలు ప్రమాదాలు జరిగాయి కూడా! నెల్లూరు గ్రామీణ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఈ సర్వీస్ రోడ్డు యొక్క ప్రాధాన్యతను గుర్తించారు. నగరంలో సర్వీస్ రోడ్డు, అండర్‌పాస్ బ్రిడ్జిలు ఏర్పాటు చేయాలంటూ 5 నెలలుగా పోరాడుతున్నారు. ఈ సమస్యను కేంద్రమంత్రి యం.వెంకయ్యనాయుడు ద్వారా కేంద్ర ఉపరితల రవాణాశాఖ మంత్రి నితిన్‌గడ్కరీ దృష్టికి కూడా తీసుకెళ్లారు. తద్వారా వారి నుండి సర్వీస్‌రోడ్డు, అండర్ పాసింగ్ బ్రిడ్జిలకు హామీ సాధించారు. ఆయన కృషి ఫలితమే ఇప్పుడు బుజబుజనెల్లూరు సర్వీస్‌రోడ్డు పనులు మొదలయ్యాయి.

# గోడలపై చెత్తరాతలకు చెక్!

- నెల్లూరు నగర కమిషనర్



స్వచ్ఛభారత్ స్ఫూర్తితో గోడలపై అనవసరమైన పెయింటింగ్‌లను తొలగించి స్ఫూర్తిదాయకమైన ఫోటోలను ప్రచురించేందుకు నెల్లూరు నగర కార్పొరేషన్ కమిషనర్ ఢిల్లీరావు శ్రీకారం చుట్టారు. ఆదివారం మాగుంట లే అవుట్ అండర్‌బ్రిడ్జి గోడలపై పెయింట్లు, పోస్టర్లను తొలగించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరం సుందరీకరణకు తగిన చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగా నేస్తం ఫౌండేషన్ సభ్యులు ముందుకు రావడాన్ని అభినందించారు. గోడలపై స్ఫూర్తిదాయకమైన పెయింట్లు వేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, సహకారం అందిస్తున్న కళ్యాణమస్తు షాపింగ్‌మాల్ నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. నేస్తం ఫౌండేషన్ అధ్యక్షుడు కోరం ప్రవీణ్ కుమార్, వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు సత్యనాగేశ్వరరావు, దాసరి రాజేష్ పాల్గొన్నారు.

# ఎంసెట్‌లో తగ్గిన ర్యాంకుల జోరు

ఆన్‌లైన్ పరీక్షల వల్ల ఈసారి జిల్లాలో ఎంసెట్ ర్యాంకులు బాగా తగ్గాయి. ఆన్‌లైన్ పరీక్షపై విద్యార్థులకు అవగాహన లేదు. కొన్ని కాలేజీల వాళ్ళు పరీక్షకు కొన్నిరోజుల ముందు పలు కళాశాలల్లో రిహార్సల్స్ చేయించినా విద్యార్థులు ఆన్‌లైన్ పరీక్షా విధానాన్ని పూర్తిగా వంటబట్టించుకోలేకపోయారు. ఈ నెల 5వ తేదీ ఎంసెట్ ఫలితాలు విడుదల చేశారు. మెడిసిన్‌లో నారాయణ కాలేజీకి చెందిన లాస్య రాష్ట్ర స్థాయి 5వ ర్యాంకు సాధించింది. జిల్లాలో ఈ ర్యాంకు తప్పితే వందలోపు ర్యాంకు ఇంకేదీ లేదు. ఇంజనీరింగ్‌లో 152వ ర్యాంకు జిల్లాలో టాప్ ర్యాంక్ కావడం విశేషం. జిల్లాలో 12100 మంది ఇంజనీరింగ్ పరీక్ష వ్రాయగా 9072మంది, 8060 మంది మెడిసిన్, అగ్రికల్చర్ పరీక్ష వ్రాయగా 4936 మంది అర్హత సాధించారు.

# న్యాయమూర్తులకు వీడ్కోలు



నెల్లూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల బదిలీ అయిన ఒకటవ అదనపు సీనియర్ సివిల్‌జడ్జి జి.భూపాల్‌రెడ్డి, ఒకటవ అదనపు జూనియర్ సివిల్‌జడ్జి యస్.హైమావతి, ఎక్సైజ్‌కోర్టు మొదటి తరగతి జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఎ.పద్మ, మొదటి తరగతి స్పెషల్ మొబైల్ మేజిస్ట్రేట్ వై.జె. పద్మశ్రీలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షప్రధానకార్యదర్శులు పి.ఫణిరత్నం, ఆర్.రోజారెడ్డి, సీనియర్ న్యాయవాదులు వేనాటి చంద్రశేఖర్‌రెడ్డి, ఒ.అబ్బయ్యరెడ్డి, పి.ఇ.విజయం, పి.సి.కృష్ణయ్య, నావూరు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు కబుర్లు

# ప్రెస్‌క్లబ్‌లో ప్రెస్ అకాడమీ ఛైర్మెన్



ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ ఛైర్మెన్ వి.వాసుదేవదీక్షితులు 9వ తేదీ నెల్లూరు, మహబూబ్‌ఖాన్ పార్కులోని ఏపియుడబ్ల్యుజె ప్రెస్‌క్లబ్‌ను సందర్శించారు. యూనియన్ నాయకులు ఏ.జయప్రకాశ్, వి.వెంకటేశ్వర్లు, వి.నరసింహులు, ఎన్.దేవకుమార్‌లు ఆయనకు స్వాగతం పలికారు. జిల్లాలోని జర్నలిస్టుల సమస్యలను వారు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన వాసుదేవ దీక్షితులు పాత్రికేయుల సమస్యలను ముఖ్యమంత్రికి విన్నవించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ లాల్‌జాన్ కూడా పాల్గొన్నారు.

# సింహపురిలో మోకాళ్ల మార్పిడి శస్త్ర చికిత్స

నెల్లూరులోని సింహపురి హాస్పిటల్లో రోగికి అధునాతన టైటానియం నైట్రేడ్‌తో తయారు చేసిన గోల్డెన్ నీని ఉపయోగించి మోకాళ్ల చిప్పల మార్పిడి శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించినట్లు హాస్పిటల్ ఆర్థోపెడిక్ సర్జన్ శశిధర్‌రెడ్డి తెలిపారు. నెల్లూరురూరల్ చింతారెడ్డిపాలెం జాతీయ రహదారి సమీపంలోని సింహపురి హాస్పిటల్లో 6వతేదీ విలేకర్లతో మాట్లాడుతూ నెల్లూరుకు చెందిన ఉషారాణి పదేళ్లుగా మోకాలి చిప్పల నొప్పులతో బాధపడుతూ చికిత్స కోసం సింహపురి ఆసుపత్రికి వచ్చారన్నారు. రెండు మోకాళ్ళకు శస్త్ర చికిత్స నిర్వహించి ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా గోల్డెన్‌నీని అమర్చామన్నారు. ఈ పరికరం 30ఏళ్ళు సమర్థవంతంగా పనిచేస్తుందని తెలిపారు. హాస్పిటల్ వైద్యులు రాజమోహన్‌రెడ్డి, మహేంద్రనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో...

# వంద శాతం ఫలితాలు

పదవ తరగతి ఫలితాల్లో నెల్లూరు జిల్లా వ్యాప్తంగా 96 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు నూరు శాతం ఉత్తీర్ణత సాధించాయి. ఆయా పాఠశాలల్లో 10/10 జిపిఏని 14మంది సాధించారు. గతంతో పోల్చుకుంటే ఈసారి జిల్లా వ్యాప్తంగా 94.80 ఉత్తీర్ణత శాతంతో జిల్లా రాష్ట్ర వ్యాప్తంగా 4వ స్థానంలో నిలవడంతో పాటు అన్ని యాజమాన్య పాఠశాలల్లో 1008 మంది 10/10 జిపిఏ సాధించడంతో జిల్లా మంత్రులు పొంగూరు నారాయణ, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి,

# కిషోర్స్ రత్నంలో 58మందికి 10 జిపిఎ



నెల్లూరుజిల్లా వ్యాప్తంగా డాక్టర్ కిషోర్స్ రత్నం విద్యాసంస్థల్లో 58 మంది పదికిపది జిపిఏ సాధించారని విద్యాసంస్థల జనరల్ మేనేజర్ రామ్మూర్తినాయుడు తెలిపారు. నెల్లూరు సరస్వతీనగర్‌లోని రత్నం స్కూల్లో పదికి పది జిపిఏ సాధించిన విద్యార్థులను అభినందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కిషోర్స్ రత్నం విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. సరస్వతీనగర్‌లోని జేఇఇ ఒలింపియాడ్ నుంచి 21మంది, థింక్ నెక్స్ట్ రిత్విక్ స్కూల్ నుంచి 14మంది, సిఐ ఒలింపియాడ్ నుంచి 9మంది, ఫ్యూచర్ విజన్ స్కూల్ నుంచి నలుగురు, టెక్నో స్కూల్, సి.వి.రామన్ స్కూలు నుంచి ముగ్గురు, వేదాయపాలెం స్కూల్ నుంచి ఇద్దరు, కావలి రత్నం స్కూల్ నుంచి ఇద్దరికి పదికి పది జిపిఏ వచ్చాయని వివరించారు.

# వేదవ్యాసలో నలుగురికి 10కి10



టెన్త్ ఫలితాలలో వేదవ్యాస స్కూలు నలుగురు విద్యార్థులు ఎ.హాసిత్, ఎమ్.డి. ఇమ్రాన్ ఫైజ్, డి.లహరి ప్రియ, యస్.కె. సుహాన బాను జిపిఏ 10/10 పాయింట్స్ సాధించారు. ముగ్గురు విద్యార్థులు 9.8 పాయింట్స్, ఆరుగురు విద్యార్థులు 9.7 పాయింట్స్, ఏడుగురు విద్యార్థులు 9.5 పాయింట్స్ సాధించారు. 48 మంది విద్యార్థులలో 29 మంది విద్యార్థులు 'ఎ' గ్రేడ్ సాధించారని స్కూల్ కరస్పాండెంట్ ఏ.పి.బాలాజీ తెలిపారు.

జిల్లాలో...

# పెద్దసార్ల బదిలీలు

జిల్లాలో పలువురు ఉన్నతాధికారుల బదిలీలు జరిగాయి. జిల్లా రెవెన్యూ అధికారిగా వున్న కృష్ణభారతిని విఆర్‌లో వుంచారు. కొత్త డిఆర్‌ఓగా విజిలెన్స్ డిప్యూటీ డైరెక్టర్‌గా పనిచేస్తున్న వెంకట సుబ్బయ్యను నియమించారు. టూరిజం ఐడిగా పనిచేస్తున్న చంద్రమౌళిని చిత్తూరు జిల్లా జేసీ-2గా బదిలీ చేశారు. తెలుగు గంగ స్పెషల్ కలెక్టర్‌గా నెల్లూరు కార్పొరేషన్ కమిషనర్ ఢిల్లీరావు సతీమణి పి.ప్రశాంతిని నియమించారు. ఆమె విజయనగరం డిఆర్‌డిఏ పి.డిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ ఇక్కడకు బదిలీ అయ్యారు. అలాగే ఆత్మకూరు ఆర్డీఓగా బాపిరెడ్డిని నియమించారు. ఇక్కడ ఆర్డీఓగా వున్న రమణకు ఇంకా ఎక్కడా పోస్టింగ్ ఇవ్వలేదు.

# శ్రీహరికి డిపిఓ బాధ్యత

డ్వామాలో ఏపిడిగా పనిచేస్తున్న శ్రీహరిని జిల్లా ఇన్‌ఛార్జ్ పంచాయితీ అధికారిగా నియమించారు. ఇప్పటివరకు ఇన్‌ఛార్జ్ డిపిఓగా వ్యవహరిస్తున్న వెంకట సుబ్బయ్యను డిఆర్‌ఓగా నియమించడంతో, ఆ స్థానంలో శ్రీహరిని ఇన్‌ఛార్జ్‌గా నియమించారు.

జిల్లా కలెక్టర్ ముత్యాలరాజులు జిల్లా విద్యాశాఖాధికారి మువ్వా రామలింగంను ఫోన్ ద్వారా అభినందించారు.

ప్రత్యేక తరగతులు మేలు చేసాయి

పదవ తరగతి ఫలితాల సందర్భంగా డిఇఓ మువ్వా రామలింగం 6వ తేదీ డిఇఓ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ గత ఫలితాల్లో జిల్లా 10 స్థానాల కంటే కిందే వుండేదని, ఈసారి ఫలితాల్లో జిల్లా 4వ స్థానానికి రావడం వెనుక జిల్లా కలెక్టర్‌తో పాటు ఉపాధ్యాయులు, అధికారుల పాత్ర ఎంతో ఉందన్నారు.

# ఎస్ఆర్‌కె విజయకేతనం

పదవ తరగతి ఫలితాల్లో ఎస్ఆర్‌కె స్కూల్ విద్యార్థులు విజయకేతనం ఎగురవేసారని స్కూల్ డైరెక్టర్ దిలీప్‌కుమార్, కరస్పాండెంట్ కృష్ణమూర్తి తెలిపారు. మాగుంట లేఅవుట్‌లోని ఎస్ఆర్‌కె స్కూల్లో అధికమార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను అభినందించిన అనంతరం వారు మాట్లాడుతూ ఏడుమందికి 10 పాయింట్లు, 14మందికి 9.8పాయింట్లు సాధించగా, ఏ గ్రేడ్‌లో తెలుగులో 94 మంది, హిందీలో 93 మంది, ఇంగ్లీషులో 115మంది, మ్యాథ్స్‌లో 111మంది, సైన్స్‌లో 116మంది, సోషల్లో 118 మంది సాధించారన్నారు.

# మైథిలి స్కూల్ ప్రతిభ

పదోతరగతి పరీక్షా ఫలితాలలో నెల్లూరు, చంద్రమౌళినగర్‌లోని మైథిలి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ప్రతి సంవత్సరం లాగానే ఈ ఏడాది కూడా నూరుశాతం ఫలితాలను సాధించింది. జి.మౌక్తికరెడ్డి 10 పాయింట్లు, కె.ప్రవలిక, ఎస్.కె.తాహిర్ అహ్మద్‌లు 9.8 పాయింట్లు సాధించారు. ఐదుమంది విద్యార్థులు 9.7 పాయింట్లు, 30మంది విద్యార్థులు 9కి పైగా పాయింట్లు సాధించారు.




## యాదవులు సారధులుగానే కాదు...

# వారధులు కూడా కావాలి!

నెల్లూరు నగరంలోని ఎంసిఎస్ కళ్యాణ మండపంలో సోమవారం యాదవ ఎంప్లాయిస్ సొసైటి జిల్లా ఆత్మీయ సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్యఅతిథులుగా ఏపి బిసి చైర్మెన్ పి.కృష్ణయ్య, నెల్లూరు నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌యాదవ్, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, మాజీఎమ్మెల్యే బీద మస్తాన్‌రావులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా అనిల్‌కుమార్‌యాదవ్ మాట్లాడుతూ యాదవ ఉద్యోగులందరూ ఐకమత్యంగా కలసిమెలసి ఉండాలన్నారు. యాదవ ఎంప్లాయిస్ సొసైటి స్థాపించిన సంవత్సర కాలంలోనే జిల్లాలోనే కాకుండా రాష్ట్రంలోని ఆరు, ఏడు జిల్లాల్లో విస్తరించడం అభినందనీయమన్నారు. మాజీఎమ్మెల్యే బీద మస్తాన్‌రావు మాట్లాడుతూ యాదవ ఎంప్లాయిస్ సొసైటి ఉద్యోగులందరిని కలుపుకునిపోవడంలో రాష్ట్రంలోనే ముందున్నదని, భవిష్యత్‌లో కూడా ఇదే పంథాను అనుసరించాలన్నారు. ఎంఎల్‌సి బీద రవిచంద్ర మాట్లాడుతూ ఉద్యోగులు యాదవ జాతి ప్రజలకు రాజకీయ నాయకులకు మధ్య వారధిగా ఉండాలని పిలుపునిచ్చారు. యాదవ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో యాదవ ఎంప్లాయిస్ సొసైటి ముందుండడం హర్షణీయమన్నారు.

ఈ సదస్సులో జిల్లా అధ్యక్షులు ఎన్.రవీంద్ర, ప్రధానకార్యదర్శి జి.శ్రీనివాసులు, ఆర్థిక కార్యదర్శి డి.వెంకటేశ్వర్లు, జానకిరామ్, రాష్ట్ర కన్వీనర్ జి.హజరత్తయ్య, కార్పొరేటర్ రూప్‌కుమార్‌యాదవ్, అఖిల భారతీయ జిల్లా మహాసభ అధ్యక్షులు ఎన్.వి.రమణయ్య తదితరులు పాల్గొన్నారు. జిల్లా నలుమూలల నుండి దాదాపు 1100 మంది ఉద్యోగులు ఈ సదస్సులో పాల్గొన్నారు.

# అక్టోబర్‌కల్లా బ్యారేజీ పూర్తి చేయాలి



అక్టోబర్ 2017 నాటికి సంగం బ్యారేజీ పనులు పూర్తి చేయవలసిందిగా సంబంధిత కాంట్రాక్టర్ ఆర్.ఆర్.ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ వారిని రాష్ట్ర మున్సిపల్‌శాఖా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ కోరారు. ఆదివారం సంగం బ్యారేజీ పనుల పరిశీలన అనంతరం జల వనరులశాఖ సంగం బ్యారేజ్, సోమశిల ప్రాజెక్ట్ ఉత్తర, దక్షిణ కాలువ పనుల పురోగతిపై సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బ్యారేజ్ పనులు వేగవంతంగా జరుగుతుండడంపై ఆనం దాన్ని వెలిబుచ్చారు. మొత్తం 43 రాఫ్ట్‌లకు గాను 27 రాఫ్ట్‌లు పూర్తి అయ్యాయని, 55శాతం బ్యారేజ్ పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. తొలుత 846మీ. బ్యారేజ్ ప్రతిపాదనలు కాగా, తదుపరి 1190 మీ. పొడిగింపు జరిగిందని తెలిపారు. బ్యారేజ్ పనుల విషయమై బిల్లు చెల్లింపుపై గాని, లేదా పరిపాలన అనుమతుల విషయంలో గాని, సంబంధిత అధికారులతో చర్చించి తక్షణమే చర్యలు చేపట్టడం జరుగుతుంద న్నారు. పట్టిసీమ ప్రాజెక్ట్ పనులను 5నెలల్లో పూర్తి చేసి తొలివిడతగా 8టిఎంసిల నీటిని కృష్ణానదికి లిఫ్ట్ చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో 2కోట్ల ఎకరాల మేర వ్యవ సాయ భూములు వున్నప్పటికి, కేవలం 75లక్షల ఎకరాలకు మాత్రమే పూర్తి స్థాయిలో సాగునీరు అందివ్వడం జరుగు తుందని, 25లక్షల ఎకరాల్లో వర్ష ఆధారిత వ్యవసాయం జరుగుతుందని తెలిపారు. ప్రతి నీటి బొట్టును పరిరక్షించుకొని, 2కోట్ల సాగునీరు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. నీరు-చెట్టు కార్యక్రమం ద్వారా గత సంవత్సరం నెల్లూరుజిల్లాలో లక్షా 50వేల ఎకరాలు సాగు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు బీద రవిచంద్ర, మాజీమంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, జలవనరుల శాఖ చీఫ్ ఇంజనీర్ సుధాకర్, ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ అధికారి యం.వి.రమణ, ఇతర శాఖాధి కారులు తదితరులు పాల్గొన్నారు.

# టీచర్‌గా మారిన కలెక్టర్!



వేసవిలో 6వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు ప్రారంభించిన ప్రత్యేక తరగతులు సంతృప్తికరంగా నడుస్తున్నాయని జిల్లా కలెక్టర్ ఆర్.ముత్యాలరాజు అన్నారు. 6వ తేదీ ఉదయం నెల్లూరు మూలాపేటలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. విద్యార్థులకు జిల్లా కలెక్టర్ ఒక గంట పాటు ఆంగ్ల పాఠాన్ని బోధించి ప్రశ్నలు అడిగారు. విద్యాబోధన, ఆవశ్యకత, లక్ష్యాలను నిర్దేశించుకోవడం, ప్రణాళికాబద్ధమైన విద్యాభ్యాసం పట్ల విద్యార్థులకు కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్వశిక్షా అభియాన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ యం.కనకనరసారెడ్డి, మండల విద్యాశాఖాధికారి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమంలా కాంగ్రెస్ సభ్యత్వ నమోదు

**- డిసిసి అధ్యక్షుడు పనబాక**



నెల్లూరుజిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్‌పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఉద్య మంలా చేపట్టాలని డిసిసి అధ్యక్షుడు పనబాక కృష్ణయ్య పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. ఆదివారం ఇందిరాభవన్‌లో సభ్యత్వ నమోదు పుస్తకాలు విడుదల కార్యక్రమం జరిగింది. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ జిల్లాలోని 10 నియోజకవర్గాల్లో నమోదు కార్యక్రమం 2475బూత్‌ల పరిధిలో పక్కాగా జరగా లని వివరించారు. పార్టీ రాష్ట్ర నాయకులు సి.వి.శేషారెడ్డి, చేవూరు దేవకుమార్‌రెడ్డి, రఘురామ్ ముదిరాజ్, నగర అధ్యక్షుడు ఉడతా వెంకట్రావ్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి నాయకుడు ఓ లక్ష్యంగా పెట్టుకుని ఈ కార్యక్రమం పూర్తి చేయాలన్నారు. పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి తమ సత్తా చాటుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో గూడూరు, కావలి, ఆత్మకూరు, వెంకటగిరి, సూళ్ళూరుపేటల నుంచి గోపాలకృష్ణయ్య, రమేష్‌రెడ్డి, మస్తానయ్య, భవాని నాగేంద్రప్రసాద్, ఈశ్వరయ్య, సుధాకర్ పాల్గొని మాట్లా డారు. జిల్లా నేతలు పత్తి సీతారాంబాబు, శివాచారి, షేక్ ఫయాజ్, శీలం తిరుప తయ్య, కేశవనారాయణ, డి.శివప్రసాద్, లతారెడ్డి, అనూరాధారెడ్డి, మల్లి బాలకృష్ణ, శేఖర్‌బాబు, శ్రీనివాసులు, ముమిత్‌షా తదితరులు పాల్గొన్నారు.

## దాతల సాయంతో...

# ముస్లిం శ్మశానవాటికల అభివృద్ధి



నెల్లూరురూరల్ నియోజకవర్గ పరిధిలోని 30వ డివిజన్ గాంధీనగర్ మసీదులో సోమవారం ఉచిత ఖత్నా కార్యక్రమాన్ని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రారంభించి చిన్నా రులకు నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి మాట్లాడుతూ రూరల్ నియోజకవర్గంలోని నాలుగు ముస్లిం శ్మశానాల్లో ప్రగతినగర్, జ్యోతినగర్, ఎన్‌సిసి కాలనీల్లోని శ్మశాన వాటికలను దాతల సహాయంతో, ఎంపి నిధులతో, కార్పొరేషన్ నిధులతో, తన స్వంత నిధులతో అభివృద్ధి చేస్తానన్నారు. కొత్తూరు శ్మశాన వాటికను కూడా అందరి సహకారంతో అభివృద్ధి చేస్తానన్నారు. రూరల్ నియోజకవర్గంలో షాదీమంజిల్ నిర్మాణానికి తనవంతుగా తన ఎంఎల్‌ఏ జీతం నుండి 10లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ జనరల్ సెక్రటరి సలీమ్, ఇస్మాయిల్, ఖాద్రీ, డా॥ సత్తార్, అలీనవాజ్, 43వ డివిజన్ కార్పొరేటర్ ఖలీల్, షేక్ రబ్బానీ, షేక్ షాజీద్, షేక్ రఫీ, షేక్ జిలాని, ముస్తాఫ్, పావళ్ళ ప్రసాద్, ఎల్లయ్య ముదిరాజ్, హరిబాబు, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

# ఒక్క పథకాన్ని కూడా సక్రమంగా అమలుచేయని ప్రభుత్వం

**- ఎమ్మెల్యే అనిల్ విమర్శ**



ఈ మూడేళ్ళలో తెలుగుదేశం ప్రభుత్వం ప్రజల అభ్యున్నతి కోసం ఒక్క పథకాన్ని కూడా సక్రమంగా అమలు చేయలేదని నెల్లూరు నగర ఎమ్మెల్యే డా. అనిల్‌కుమార్ యాదవ్ విమర్శించారు. నగరంలోని 4వ డివిజన్ కిసాన్‌నగర్‌కు చెందిన నాగేంద్ర, స్థానిక యువకులు, మహిళలు మంగళవారం ఎమ్మెల్యే సమ క్షంలో వైఎస్సార్సీపిలో చేరిన సంద ర్భంగా ఎమ్మెల్యే అనిల్ మాట్లాడుతూ, ప్రజలు అనేక సమస్యలతో బాధలు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. పేదలకు ఇంతవరకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని, పెన్షన్లు సంపూర్ణంగా ఇచ్చిన పరిస్థితి లేదని విమర్శించారు. నిరుద్యోగ భృతిగా రెండువేల రూపాయలు అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెప్పారే గానీ, అది ఆచరణలోకి రాలేదన్నారు. రాబోయే రోజుల్లో వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలనే ఆలోచన యువతలో వుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ముక్కాల ద్వారకానాథ్, కార్పొరేటర్లు ఓబిలి రవిచంద్ర, దామవరపు రాజశేఖర్, ఎం.డి ఖలీల్ అహ్మద్, గోగుల నాగరాజు, నాయకులు పోలంరెడ్డి వెంకటేశ్వర్లురెడ్డి, సంక్రాంతి కళ్యాణ్, బి.హరిప్రసాద్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

అధునాతన గృహోపకరణాలకు చిరునామా
అమ్మ ఫర్నిచర్ మాల్
మినీబైపాస్‌రోడ్, నెల్లూరు.
Latest & New Models
ప్రతి కొనుగోలు పై డిస్కౌంట్ కలదు

# ప్రేక్షకులను బాగా ఆకట్టుకున్న నాటిక పోటీలు

## గూడూరు సంస్కృతీ సమ్మేళనం ఆధ్వర్యంలో ఘనంగా 64వ జాతీయ సాంఘిక నాటిక పోటీలు



ఈ రోజుల్లో ఒక సాంస్కృతిక సంస్థను స్థాపించి నిర్వహించడమనేది చాలా గొప్ప విషయం. అలాంటిది 64 ఏళ్ళపాటు నిర్విఘ్నంగా దానిని నడపడమంటే మాటలు కాదు. అలాంటి గొప్ప ఘనతను గూడూరు సంస్కృతీ సమ్మేళనం సాధించిందంటే అతిశయోక్తి కాదు. రాష్ట్రంలోగానీ, దేశంలోగానీ ఇలాంటి సాంస్కృతిక సంస్థలు అరుదుగా, వేళ్ళమీద లెక్కపెట్టగలిగినన్ని మాత్రమే వుంటాయనడంలో ఎలాంటి సందేహం లేదు.

1954లో నెల్లూరుజిల్లాలోని గూడూరులో ఈ సాంస్కృతిక సంస్థను తొలుత సాహిత్య సమ్మేళనంగా ప్రారంభించారు. 1956లో దీనిని 'సంస్కృతీ సమ్మేళనం'గా మార్చారు. కళాభిమానులు సిద్ధారెడ్డి జనార్ధనరెడ్డి, గండవరం సుబ్బరామిరెడ్డి, ఆవుల శ్రీనివాసరావు, చెన్నూరు కృష్ణమూర్తి, వై.ఎస్ రమణమూర్తి, కొండూరు వెంకటసుబ్బయ్య మొదలైన వారు స్థాపకులు.

డి.వి శేషయ్య, అయితా బలరామయ్య, కె.వి రమణారెడ్డి, బివి కృష్ణయ్య, పి.వేణు, సి.ఎస్ రాయలు, రంగాచారి, వై.జె ప్రభాకరరెడ్డి, అల్లూరు రంగారెడ్డి గార్లు ఈ సంస్థ అభివృద్ధికి అహరహం కృషిచేశారు. ఎందరో మహానుభావులు ఈ సంస్థకు సహాయ సహకారాలు అందించారు. శ్రీ పెల్లేటి రాజారామిరెడ్డి గారు తన చివరి శ్వాసవరకు ఈ సంస్థ పురోగతికి బాటలు వేశారు. గత 64 ఏళ్ళుగా ఈ సంస్థ నిర్వహిస్తున్న నాటిక పోటీలకు దాదాపు సినీరంగ ప్రముఖులందరూ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. శ్రీయుతులు అక్కినేని నాగేశ్వరరావు, వాణిశ్రీ, తాపీ ధర్మారావు, ఆత్రేయ, రమణారెడ్డి, గుమ్మడి, మిక్కిలినేని, కోట శ్రీనివాసరావు వంటి ప్రముఖులెందరో ఇక్కడికి విచ్చేసిన వారిలో వున్నారు.

నాటిక పోటీలే కాకుండా ప్రతి ఏడాది క్రమం తప్పకుండా అయిదురోజుల పాటు 'సాహిత్య పంచమి' కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తున్నారు. సంగీత, నృత్య పాఠశాలను నిర్వహిస్తూ ఎంతో మంది చిన్నారులకు నాట్యంలో శిక్షణ ఇస్తున్నారు. ఈ సంస్థ అధ్యక్షులు శ్రీ సిద్ధారెడ్డి జనార్దనరెడ్డి రూ.20 లక్షల భూరి విరాళాన్ని ఇవ్వడం ఎంతైనా విశేషం. అది ఆయన కళాభిమానం.. దాతృత్వం. ఇంకా మరికొందరు కళాపోషకులు, కళారాధకులు మరియు మిత్రుల ద్వారా కొంత మొత్తాన్ని సేకరించి, దానిని డిపాజిట్ చేసి, ఆ వచ్చే వడ్డీతో ప్రతి ఏటా క్రమం తప్పకుండా ఎన్నో విశిష్టమైన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. జి.జి నాయుడు, జానా శివయ్య, కొణిదల మునిగిరీష్, అద్దంకి సుబ్రహ్మణ్యం, కట్టా మురళీకృష్ణ, దువ్వూరు జనార్ధన్, చుట్టి అశోక్, బి. నిరంజన్ తదితరులంతా సంస్థ కార్యకర్తలుగా వుంటూ ఆ బాధ్యతలను చేపట్టి, తమ సేవలందిస్తూనే వున్నారు.

ప్రతి ఏడు లాగే, ఈ ఏడాది కూడా ఈ సంస్థ ఎంతో ప్రతిష్టాత్మకంగా నాటిక పోటీలను నిర్వహించింది. ఈ నెల 4,5,6,7 తేదీల్లో ఈ పోటీలు నిర్వహించారు. తొలిరోజు అరవింద్ ఆర్ట్స్–తాడేపల్లి వారు, వల్లూరి శివప్రసాద్ రచించి, గంగోత్రి సాయి దర్శకత్వం వహించిన 'ఆగ్రహం' నాటికను ప్రదర్శించారు. లైంగిక వేధింపుల నేపథ్యంగా సాగిన ఈ నాటిక లైంగిక నేరాలకు పాల్పడే నేరస్థులకు ఇంటినుంచే నిరసనలు ప్రారంభం కావాలని సూచిస్తుంది. ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగిన ఈ నాటిక ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంది. అదేవిధంగా, ఆ రోజే చెరుకూరు సాంబశివరావు రచించి, దర్శకత్వం వహించిన 'గోవుమాలచ్చిమి' నాటికను ఉషోదయా కళానికేతన్, కట్రపాడు వారు అద్భుతంగా ప్రదర్శించి, మంచి సెంటిమెంట్‌తో 'అద్దె గర్భం' ఆధారంగా అల్లిన కథతో ఆకట్టుకున్నారు.

5వ తేది పిఎన్ఎమ్ కవి రచించి, దర్శకత్వం వహించిన 'ప్రియమైన శత్రువు' నాటికను విటిపిఎస్ కల్చరల్ అసోసియేషన్, ఇబ్రహీంపట్నం వారు ప్రదర్శించారు. ప్లాస్టిక్ వస్తువుల వాడకం వల్ల వచ్చే ముప్పును వివరిస్తూ, హాస్యప్రధానంగా ఈ నాటికను ప్రదర్శించి ప్రేక్షకులను అలరించారు.

వరికూటి శివప్రసాద్ రచించి, దర్శకత్వం వహించిన 'చేతివ్రాత' నాటికను జనచైతన్య–ఒంగోలు వారు ప్రదర్శించారు. డబ్బే ప్రధానమైపోయిన నేటి సమాజంలో కుటుంబవ్యవస్థలోని బంధాలు ఎలా విచ్ఛిన్నమయిపోతున్నాయో కళ్ళకు కట్టినట్లుగా ప్రదర్శించారు. 6వ తేదిన చైతన్య కళాభారతి–కరీంనగర్ వారు 'ఈ లెక్కింతే' నాటికను ప్రదర్శించారు. రచన పి.శివరాం. దర్శకత్వం మంచాల రమేష్. వ్యసనాలు.. రాజకీయాలు–వాటి పర్యవసానాలు, ఆర్థిక అవసరాలు, కుట్రలు, కుతంత్రాలు, గ్రామీణ జీవితంలో ఎలా చిచ్చుపెడుతున్నాయో ఈ నాటికలో హృద్యంగా ప్రదర్శించారు. అభినయ ఆర్ట్స్–గుంటూరు వారి 'సరికొత్త మనుషులు' నాటిక, అనాధాశ్రమాలు లేని భారతదేశాన్ని కోరుకుంటుంది. దీనికి రచన శిష్టా చంద్రశేఖర్, దర్శకత్వం ఎన్.రవీంద్రరెడ్డి. ఇకపోతే, డబ్బు సంపాదించడమే పరమావధి కాకూడదని, పిల్లలను నిర్లక్ష్యం చేయకూడదని 'ఇంకెంత దూరం' నాటిక చెప్తుంది. ఈ నాటికను శ్రీకృష్ణా తెలుగు థియేటర్ ఆర్ట్స్–న్యూఢిల్లీ వారు జనరంజకంగా ప్రదర్శించారు. ఈ నాటిక రచన శారదాప్రసన్న. ద్వాదశి సత్యనారాయణమూర్తి దర్శకత్వం.

శాలివాహన కళామందిర్–చెన్నూరు వారు ప్రదర్శించిన 'ఆగండి! నేనూ వస్తున్నా!'.. నాటిక.. నాటకరంగాన్ని ప్రోత్సహించాలనే సందేశం ఇస్తూ అందరినీ ఆకట్టుకునేవిధంగా సాగింది. ఈ నాటికను గండవరం సుబ్బరామిరెడ్డి రచించగా, వలిమేటి మస్తానయ్య దర్శకత్వం వహించారు.

7వ తేదిన 'సుదర్శనం', నెల్లూరు వారు 'మాతృవందనం' నాటికను ప్రదర్శించారు. డబ్బు కోసం తల్లిని మట్టుబెట్టాలనే కొడుకు ఒకడు, తల్లికోసం తన కిడ్నీని రహస్యంగా విక్రయించి తల్లికి స్వస్థత చేకూర్చాలని తాపత్రయపడే కుమారుడొకడు. వీరి మధ్య తేడా చూపిస్తూ, చివరికి తల్లి రుణం తీర్చుకోవడం ఎంతటి గొప్పవిషయమో ఈ నాటిక నిరూపిస్తుంది. ఈ నాటికను పడకంట్ల నాగరాజారావు రచించగా, నెల్లూరు సుధాకర్ దర్శకత్వం వహించారు. మంచి సందేశంతో కూడిన నాటిక ఇది.

ఆరుబయట ఆహ్లాదకరమైన వాతావరణంలో, విద్యుద్దీపాల కాంతులతో శోభాయమానంగా ఏర్పాటుచేసిన వేదిక మీద ఈ నాలుగురోజుల పాటు ఎంతో మనోహరంగా..ఉత్సాహభరితంగా ఈ నాటిక పోటీలు సాగాయి. ప్రేక్షకులను ఈ నాటికలు బాగా ఆకట్టుకున్నాయి. వినోదాన్ని, విజ్ఞానాన్ని, చైతన్యాన్ని, మంచి సందేశాలను ఇస్తూ సాగిన ఈ నాటికలు అందరి ప్రశంసలు అందుకున్నాయి. నాటిక పోటీల అనంతరం విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. తొలిరోజు నాటిక పోటీల ప్రారంభోత్సవానికి ప్రముఖ సినీనటి సుధ విచ్చేసి కళాకారులను అభినందించారు. ఏదేమైనా, ఇన్నేళ్ళుగా సంస్కృతి సమ్మేళనం ద్వారా ఇంతటి బృహత్తరమైన రీతిలో నాటిక పోటీలు ఏర్పాటు చేసి నాటక కళను ఆదరిస్తూ, ప్రజలకు నాటక కళారంగం పట్ల వున్న ఆదరణ చెదరిపోకుండా పదికాలలపాటు పరిరక్షిస్తున్న సంస్కృతి సమ్మేళనం నిర్వాహకులందరు అభినందనీయులే. వారందరికీ ధన్యవాదాలు..కళాభివందనాలు.

**నాటికపోటీల్లో విజేతలు వీరే :**

ఉత్తమ ప్రదర్శన : 'ఆగ్రహం'. ద్వితీయ ఉత్తమ ప్రదర్శన 'గోవు మాలచ్చిమి', తృతీయ ఉత్తమ ప్రదర్శన 'చేతిరాత'.

అదేవిధంగా ఉత్తమ నటునిగా 'గోవు మాలచ్చిమి' నాటికలో నారాయణ పాత్రధారి చెరుకూరి సాంబశివరావుకు బహుమతి లభించగా, ద్వితీయ ఉత్తమ నటునిగా వెంకటేశ్వర్లు పాత్రధారి (చేతిరాత) శంకర్‌కు బహుమతి లభించింది. ఉత్తమ నటిగా గోవు మాలచ్చిమి నాటికలో వెంకటలక్ష్మి పాత్రధారిణి అమృత వర్షిణికి లభించగా, ద్వితీయ ఉత్తమనటిగా 'సరికొత్త మనుషులు' నాటికలో సుజాత పాత్రధారిణి టి.లక్ష్మి బహుమతి అందుకున్నారు. ఉత్తమ రచన అవార్డును గోవు మాలచ్చిమి నాటిక రచయిత చెరుకూరు సాంబశివరావు అందుకోగా, ఉత్తమ దర్శకునిగా 'ఆగ్రహం' నాటికకు దర్శకత్వం వహించిన గంగోత్రి సాయికి లభించింది. ఉత్తమ హాస్యనటిగా 'ప్రియమైన శత్రువు'లో శారద పాత్రధారి ఎం. లక్ష్మికి లభించగా, ఉత్తమ రంగాలంకరణ బహుమతి ప్రియమైన శత్రువు నాటికకే లభించింది. ఉత్తమ విలన్‌గా 'ఆగ్రహం'లో చక్రపాణి పాత్రధారి గంగోత్రిసాయికి లభించగా, ఉత్తమ సహాయనటునిగా 'చేతిరాత'లో గోవింద రాజులు పాత్రధారి భద్రేశ్వరరావుకు లభించింది. ఉత్తమ సంగీతానికిచ్చే బహుమతిని 'గోవు మాలచ్చిమి'లో పి.లీలా మోహన్ సాధించుకున్నారు.

ఇకపోతే, జ్యూరీ అవార్డులను వరుసగా 'మాతృవందన'లో ఎస్ఐ పాత్రధారి బి. నిరంజన్, 'ఆగండి నేనూ వస్తాను'లో సీతారామయ్య పాత్రధారి వలమేటి మస్తానయ్య, 'ఈ లెక్కింతే'లో బుచ్చయ్య పాత్రధారి ఎ.కిషన్‌రెడ్డి, 'ఇంకెంత దూరం'లో రమణ పాత్రధారి జె.సతీష్, 'ఆగ్రహం'లో రామసుబ్బయ్య పాత్రధారి బి.వి లక్ష్మయ్యలకు లభించింది. వీరందరికీ ముఖ్యఅతిథుల చేతుల మీదుగా బహుమతి ప్రదానం జరిగింది.

**సమీక్షకులు:**

డా. గంగిశెట్టి శివకుమార్, నెల్లూరు

## నాటికలు ప్రదర్శించడం అభినందనీయం

**- పనబాక కృష్ణయ్య**

ఆధునిక కాలంలో ప్రజలు టీవీలు, సెల్‌ఫోన్‌లకే పరిమితమై మానవ సంబంధాలు మరచిపోతున్నారని, జాతీయ స్థాయి నాటికలు గూడూరులో ప్రదర్శించడం అభినందనీయమని కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు పనబాక కృష్ణయ్య అన్నారు. గూడూరు పట్టణంలోని డిఎన్ఆర్ కమ్యూనిటి హాలులో సంస్కృతి సమ్మేళనం ఆధ్వర్యంలో జాతీయ స్థాయి నాటికల ముగింపు వేడుకలను ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పనబాక కృష్ణయ్య మాట్లాడుతూ సామాజిక స్థితిగతులకు అద్దంపట్టే నాటకరంగంలోని నాటికలు ప్రజలను హత్తుకుంటాయని తెలిపారు. సంస్కృతి సమ్మేళనం కార్యదర్శి మునిగిరీష్ మాట్లాడుతూ పట్టణంలో ఎంతోమంది దాతలు సంస్థకు సహాయసహకారాలు అందించారని, వారి సహాయాన్ని మరువలేమని తెలిపారు. రాబోవు రోజుల్లో సంస్థ తరపున మరెన్నో సాంస్కృతిక కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి, డాక్టర్ సి.జనార్ధన్‌రెడ్డి, సోమిశెట్టి చెంచురామయ్య, అశోక్‌కుమార్, జనార్ధన్, నాగేశ్వర రావు, కిషోర్‌కుమార్, అనీల్‌కుమార్, కృష్ణారావు, శేగు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు డివిజన్ వార్తలు

## లిటిల్ ఏంజల్స్ అద్భుత ఫలితాలు



2017 పదవ తరగతి ఫలితాల్లో లిటిల్ ఏంజల్స్ ఇంగ్లీషు మీడియం హైస్కూలు విజయ ఢంకా మోగించింది. 11మంది విద్యార్థులకు 10జిపిఏ రావడం ఈ సంస్థ స్థాయిని తెలుపుతుందని, అందరు విద్యార్థులు ప్రథమశ్రేణిలో పాస్ కావడం ఈ పాఠశాల విద్యార్థుల పట్ల చూపే శ్రద్ధకు నిదర్శనమని స్కూల్ కరస్పాండెంట్ బి.సుబ్రహ్మణ్యం రెడ్డి, బి.శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ బి.శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ తేజాసాత్విక్, లిఖిత, కారుణ్య, హేమంత్, సాయి, ఏకాంత్, అక్షిత, ఉపేంద్ర, మనిష్, శశిత, ప్రగతి 11మంది విద్యార్థులు 10జిపిఏ సాధించినట్లు తెలిపారు. ఈ విజయం మా అంకితభావానికి నిదర్శనమని, ఈ విజయానికి కారణమైన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు.

## కనువిందుగా హంస వాహనం

గూడూరు పట్టణంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం హంస వాహనంపై గ్రామోత్సవాన్ని అత్యంత కనువిందుగా నిర్వహించారు. ఉదయం తిరుచ్చిపై గ్రామోత్సవం, స్నపన తిరుమంజనం తదితర పూజా కార్యక్రమాలను వేదపండితులు సంప్రదాయబద్ధంగా చేపట్టారు. ఉభయకర్తలుగా గంగాధరం, విశ్వేశరరావు, వెంకటసుధాకర్, గోపాలరావు తదితరులు వ్యవహరించారు.



పదవ తరగతి పరీక్షల్లో జిపిఏ 10కి 10 పాయింట్లు సాధించిన విజేతలను అభినందిస్తున్న గూడూరు వివేకానంద హైస్కూల్ కరస్పాండెంట్ చంద్రమోహన్, వంశీ తదితరులు

## మేషం



అశ్వని, భరణి, కృతిక 1 పాదము

ఉద్యోగ ప్రయత్నాలు వెనుకబడతాయి. ప్రలోభాలకు లొంగకుండా ఉద్యోగులు పని చేయాలి. అనుకున్న పనులు నిదానంగా జరుగుతాయి. రావలసిన బాకీలు నిలబడిపోతాయి. కొన్ని ముఖ్యవిషయాలు ఎవరితోనూ అనవద్దు. అనుకోని ప్రయాణాలు, శుభకార్యాలలో పాల్గొనడం జరుగుతుంది. ఆర్థిక వ్యవహారాల నిర్వహణలో జాగ్రత్త పడండి.

## కన్య



ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు

ఇతరులను అతిగా నమ్మవద్దు. వృత్తి వ్యాపారాలు సామాన్యంగా సాగుతాయి. ప్రభుత్వ అనుమతులందు ఆలస్యం, కోర్టు కేసులు వాయిదాపడటం, బంధు ముఖ్యులలో ఒకరికి అనారోగ్య బాధలుంటాయి. కుటుంబ సౌఖ్యం బాగుంటుంది. ఉద్యోగులు తమ అధికారులతోను, పబ్లిక్‌తోను జాగ్రత్తగా మెలగండి. చేయదలచిన పనులందు పొరపాట్లు రాకుండా చూచుకొనాలి.

## వృశ్చికం



విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ

శుభకార్యాలు నిర్ణయం కాగలవు. దూర ప్రయాణాలుంటాయి. సన్నిహితులే ఇబ్బందులు పెట్టే అవకాశం ఉంది. కొత్త వస్తువులు ఇంటికి సమకూరుతాయి. విద్యా ప్రగతి, ఆరోగ్యం బాగుంటుంది. ఆత్మీయులకు సహాయ పడతారు. బంధుత్వ స్నేహాలు బలపడతాయి. వ్యాపార విస్తరణకు పెట్టుబడులకు అవకాశాలు బాగుంటాయి. వృత్తి వ్యాపారాలలో ఆదాయం పెరిగి వృద్ధి కలదు.

## వృషభం



కృతిక 2, 3, 4 పాదాలు, రోహిణి, మృగశీర్ష1, 2పాదాలు

ఉద్యోగులకు కార్యసామర్థ్యంతో పాటు పని వత్తిడి ఉంటుంది. విలువైన వస్తువులను పదిలపర్చుకొనండి. పెట్టుబడులకు కొత్త అవకాశాలుంటాయి. ఆరోగ్యం ఫరవాలేదు. ఒక ముఖ్యకార్యం మీద శ్రద్ధ చూపుతారు. కోర్టు వ్యవహారాలందు అనుకూలత కలదు. కుటుంబ సౌఖ్యం బాగుంటుంది. వృత్తి వ్యాపారాలలో వ్యాప్తి బాగుండి ఆదాయం పెరుగుతుంది.



## బ్రహ్మశ్రీ స్వయంపాకుల శ్రీనివాసులు

బాలాజీనగర్, నెల్లూరు

# రాశి - మీ వాసి

**తేది. 12.5.2017 నుండి**
**తేది. 18.5.2017 వరకు**

ఈ వారము మీనంలో శుక్ర, మేషంలో రవి బుధులు, 15తేది నుండి వృషభంలో బుధుడు, సింహంలో రాహువు, కన్యలో గురువు, వృశ్చిక ధనుర్మకర కుంభ రాశులలో చంద్రుడు, ధనుస్సులో శని, కుంభంలో కేతువు సంచరిస్తారు.

**పంచాంగము:**

**ముహూర్తములు**

తేది 12 శుక్రవారము సూర్యోదయానికి ముందు గంట 2.30 నుండి గంట 4.15లోగా మీన లగ్నమున వివాహము.

**వైశాఖ బహుళపక్ష తిధులు**

| | | | |
|---|---|---|---|
| తేది. 12 | శుక్ర | విదియ | రా॥ గం.5.38వ॥ |
| తేది. 13 | శని | తదియ | పూర్తిగ |
| తేది. 14 | ఆది | తదియ | ఉ॥ గం.7.48వ॥ |
| తేది. 15 | సోమ | చతుర్థి | ఉ॥ గం.9.30వ॥ |
| తేది. 16 | మంగళ | పంచమి | ఉ॥ గం.11.00వ॥ |
| తేది. 17 | బుధ | షష్ఠి | ప॥ గం.12.04వ॥ |
| తేది. 18 | గురు | సప్తమి | ప॥ గం.12.30వ॥ |

## ధనుస్సు



మూల, పూర్వాషాఢ, ఉ.షాఢ 1 పాదము

ఉద్యోగ ప్రయత్నాలలో అనుకూలత, బంధు మిత్ర వర్గంతో సత్సంబంధాలు నెలకొంటాయి. కొత్త పెట్టుబడులు, స్థిరాస్తుల లావాదేవీలు జరుపుతారు. కుటుంబ సౌఖ్యం, ప్రముఖులతో పరిచయాలుంటాయి. వృత్తి వ్యాపారాలలో రాబడి పెరుగుట, మంచి ఆర్థికాభివృద్ధి అవకాశాలు లభించడం జరుగుతుంది. తొందరపాటు మాటలు, ప్రవర్తన లేకుండా జాగ్రత్తపడండి.

## మిధునం



మృగశీర్ష 3,4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3పాదాలు

విలువైన వస్తువులు సమకూరటం, దూరప్రయాణాలుంటాయి. బిడ్డల వివాహ విద్యా విషయాలపై శ్రద్ధ పెడతారు. అధికారులకు మంచి గుర్తింపు గౌరవాలుంటాయి. ఆరోగ్యం, విద్యాప్రగతి బాగుంటుంది. ఆర్థిక ఇబ్బందులు, వ్యవహారంలో ఇబ్బందులు సర్దుకుంటాయి. వృత్తి వ్యాపారాలు విస్తృతం మరియు ఆదాయ వృద్ధి కలదు. స్థిరాస్తుల క్రయవిక్రయాలు జరగవచ్చు.

## మకరం



ఉ.షాఢ 2, 3, 4 పాదాలు, శ్రవణ, ధనిష్ఠ 1, 2 పాదాలు

వ్యవహారాలలో మీకు మంచి విలువ వుంటుంది. కొద్దిపాటి అనారోగ్య బాధలుంటాయి. ఉద్యోగులు ఇతరులతో జాగ్రత్తగా మెలగండి. వ్యాపారులకు, ఉద్యోగులకు అధికారుల వత్తిడి ఉంటుంది. విద్యా ప్రగతి బాగుంటుంది. కుటుంబంలో కొంత అనుకూలత లేకున్నా సర్దుబాటు చేసికొంటారు. ఖర్చులు అధికంగా ఉంటాయి. కోర్టు వ్యవహారాలలో అనుకూలత కలదు.

## కర్కాటకం



పునర్వసు 4 పాదం, పుష్య, ఆశ్లేష

ఒక మంచి పనికి సంసిద్ధులై కృషి చేస్తారు. కోర్టు వ్యవహారాలు వాయిదా పడతాయి. అనుకున్న పనులు నిదానంగా జరుగుతాయి. విద్యార్థులు మంచి కృషి చేస్తారు. స్థిరాస్తుల లావాదేవీలు జరుగుతాయి. కొత్త ఆర్థికావకాశాలు త్వరలో లభించగలవు. ఆరోగ్యం ఫరవాలేదు. వ్యవహారాలలో తొందరపాటు ప్రదర్శించకండి. ఇబ్బందికరమగు పరిస్థితులు క్రమంగా చక్కబడగలవు.

## కుంభం



ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిష, పూ.భాద్ర 1,2,3 పాదాలు.

శుభకార్య నిర్ణయాలు జరుగుతాయి. ఇతరుల పనుల మీద ప్రయాణాలుంటాయి. నిరుద్యోగులకు మంచి అవకాశాలుంటాయి. కుటుంబ సౌఖ్యం బాగుంటుంది. కాంట్రాక్టు పనులు, గృహ నిర్మాణ పనులు నిదానంగా సాగుతాయి. అనవసర ఖర్చులు తప్పవు. ఆరోగ్యం బాగుంటుంది. ఆర్థిక లావాదేవీలు ఉత్సాహపరుస్తాయి. స్థిరాస్తుల కొనుగోలు జరుగవచ్చును.

## సింహం



మఖ, పుబ్బ, ఉత్తర 1పాదము

వస్తు, వాహన, ఇంటి రిపేర్ల ఖర్చులు అదనం. విద్యా ప్రగతి బాగుంటుంది. అనుకున్న పనులు టెన్షన్‌తో సాగుతాయి. నష్టాలను ఆటంకాలను ధైర్యంగా ఎదుర్కొంటారు. సభలు సమావేశాలలో మీదే కీలకపాత్ర వుంటుంది. ముఖ్యనోటీసులు అందుకుంటారు. పనులందు టెన్షన్ ఎక్కువగా ఉంటుంది. ఆర్థిక పరిస్థితి క్రమంగా బాగుంటుంది. ఖర్చులు అదుపు చేయాలి.

## తుల



చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు

విద్యార్థులు చదువుపై బాగా దృష్టి పెట్టాలి. బిడ్డల విద్యా ఉద్యోగ శుభకార్య విషయాలు ఆందోళన కలిగిస్తాయి. అనుకున్న పనులు జరుపుకొనడానికి శ్రమ పడాల్సి వస్తుంది. స్థిరాస్తుల లావాదేవీలు వాయిదా పడతాయి. ఉద్యోగులు ప్రలోభాలకు లొంగవద్దు. ఆరోగ్యం జాగ్రత్త. వృత్తి వ్యాపారాలలో అభివృద్ధి ఆదాయం బాగుంటుంది. అనుకోని ఖర్చులు పెరుగుతాయి.

## మీనం



పూర్వాభాద్ర 4 పాదం, ఉ.భాద్ర, రేవతి

ఉద్యోగులు తమ అధికారులతోను, పబ్లిక్‌తోను జాగ్రత్తగా మెలగాలి. శుభకార్యాలలో పాల్గొంటారు. అదనపు ఖర్చులు తప్పనిసరిగా ఉంటాయి. ఆహ్వానాలు నోటీసులు అందుకుంటారు. విలువైన వస్తువులు, పత్రాలు జాగ్రత్త. విద్యాప్రగతి బాగుంటుంది. కుటుంబ సౌఖ్యం కలదు. పనులు సక్రమంగా సానుకూలంగా జరుగుతాయి. మంచి ఆర్థికావకాశాలు చేజారిపోవచ్చును.

# బాబు విజన్‌కు ట్రంప్ బేజారు!

శ్రీను గల్పిక

ప్రపంచంలోని మేటి నగరాలన్నింటిని రోటిలో వేసి రుబ్బి బయటకు తీస్తే వచ్చిన అమరావతి రాజధాని నగరమది. హైటెక్‌రత్న చంద్రబాబు బృందం అమెరికా పర్యటనకు బయల్దేరబోతుంది. భువనేశ్వరీదేవి, నారా లోకేష్, బ్రాహ్మణి, దేవాన్ష్‌లు బాబు టీంకు మంగళహారతి ఇచ్చి వీడ్కోలు పలకసాగారు. తన తండ్రితో లోకేష్ వుండి... నాన్నారు, క్షేమంగా వెళ్ళి భారీ పెట్టుబడులతో లాభంగా రండి అని విషెస్ చెప్పాడు. అందుకు చంద్రబాబు... నాయనా, నేను క్షేమంగా వెళ్ళి మనశ్శాంతిగా రావాలంటే నువ్వొక వ్రతం చేయాలని చెప్పాడు. వెంటనే లోకేష్... ఉపవాసాలు వంటివి కాకుండా ఇంకే వ్రతమైనా చెప్పండి నాన్నగారు, చేస్తానన్నాడు. నేను అమెరికా నుండి తిరిగొచ్చే వరకు మౌనవ్రతం పాటించు నాయనా, నేను అమెరికా నుండి ప్రశాంతంగా, మనశ్శాంతితో తిరిగొస్తాను అని కోరాడు. అది విన్న కేంద్రమంత్రి సుజనాచౌదరి... అదేంటి సార్, చినబాబు మౌనవ్రతం పాటిస్తే ఎలా? మీరొచ్చే దాకా చినబాబే కదా అన్నీ చూసుకోవాల్సిందని అడిగాడు. అందుకు చంద్రబాబు... చిన్నబాబు ఏమీ చూసుకోలేకపోయినా ఫర్వాలేదు. కాని నేను లేనప్పుడు ఎవరికి జయంతిని చేస్తాడో, ఎవరికి వర్ధంతి శుభాకాంక్షలు చెప్తాడో తెలియక అనుక్షణం టెన్షన్ పడుతుంటాను. మనిషిని అమెరికాలో వున్నా మనసు ఇక్కడే వుంటుంది. లోకేష్ నేనొచ్చే దాకా మౌనవ్రతం పాటించాడనుకో... ఏ చింతా లేకుండా అమెరికా పర్యటన పూర్తి చేసుకోగలనన్నాడు. మీ లాజిక్ బాగుంది సార్... యుక్తికి భక్తికి ముడి పెట్టి కొట్టారు అని సుజనా కితాబిచ్చాడు. అంతలో సేద్యం శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అక్కడకు వచ్చాడు. చంద్రబాబు టీమ్‌కు విదేశీ యాన శుభాకాంక్షలు చెప్పి... అక్కడేవున్న లోకేష్‌తో... చిన్నబాబు గారు, బాగున్నారా అని పలుకరించాడు. వెంటనే లోకేష్... నేను మౌనవ్రతం పాటిస్తున్నానండి... ఎవరితోనూ మాట్లాడకూడదన్నాడు. అది విని చంద్రబాబు జుట్టు పీక్కుని, ఇక అక్కడ ఆగకుండా ఎయిర్‌పోర్టుకు బయలుదేరాడు.

★★★★★

వాషింగ్టన్‌లో జాన్‌కెనడీ ఎయిర్‌పోర్ట్. చంద్రబాబు టీం స్పెషల్ ఫ్లైట్ అప్పుడే ల్యాండయ్యింది. విమానం దిగి ఎయిర్‌పోర్టు ప్రాంగణంలోకి వచ్చిన చంద్రబాబుకు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దంపతులు, మాజీఅధ్యక్షులు బరాక్ ఒబామా, బిల్‌క్లింటన్ దంపతులతో పాటు మైక్రోసాఫ్ట్ అధినేత బిల్‌గేట్స్, సిఇఓ సత్య నాదెండ్ల, గూగుల్ సిఇఓ సుందర్ పిచాయ్‌లు ఘనస్వాగతం పలికారు. బిల్‌గేట్స్ వుండి ట్రంప్‌తో... సార్, చంద్రబాబు గారి దయవల్లే నేను మైక్రోసాఫ్ట్ కంపెనీని పెట్టగలిగాను, కంప్యూటర్‌ల వ్యాపారం చేసుకో, బాగా డెవలప్‌మెంట్ అవుతావు అని నాకు సలహా ఇచ్చింది ఆయనే అని చెప్పాడు. వెంటనే సత్య నాదెండ్ల కూడా... సార్ నాకు మైక్రోసాఫ్ట్ సిఇఓగా ఉద్యోగం ఇప్పించింది కూడా చంద్రబాబుగారే అని ట్రంప్‌తో అన్నాడు. అక్కడేవున్న సుందర్ పిచాయ్ నేనేం తక్కువ తిన్నానా.. అన్నట్లు... సార్, నేను చిన్నప్పటి నుండి చంద్రబాబు గారిని స్ఫూర్తిగా తీసుకుని చదివాను, కాబట్టే గూగుల్ సిఇఓని కాగలిగానన్నాడు. అప్పటిదాకా అందరూ చెప్పింది ఓపిగ్గా వున్న ట్రంప్ ఇక ఉండబట్టలేక... పిచ్చోళ్ళారా... అసలు నేను అమెరికా అధ్యక్షుడినయ్యిందే చంద్రబాబు గారి దయవల్ల అని చెప్పాడు. ఆ మాటకు అమెరికావాళ్లే కాదు, ఆంధ్రా నుండి వచ్చిన నాయకులు కళ్ళు కూడా గిర్రున తిరిగాయి. చంద్రబాబుకైతే ఒక్క నిముషం ఏమీ అర్ధం కాలేదు. మనసులో మాత్రం ఈ విషయం నాకు ముందే తెలుసుండుంటే ప్రతి సభలోనూ డప్పు కొట్టుకుని ఉండేవాడిని కదా అని అనుకున్నాడు. మీరు అధ్యక్షుడు కావడానికి చంద్రబాబుకు సంబంధమేంటని బిల్ క్లింటన్ అడిగాడు. దానికి ట్రంప్... 2014లో ఆయన ఎలక్షన్ చేసిన విధానాన్ని నేను అబ్జర్వ్ చేసాను. ఆచరణ సాధ్యం కాని ఋణమాఫీ, నిరుద్యోగ భృతి, కోటి ఉద్యోగాలు వంటి హామీలిచ్చి ఆయన అధికారాన్ని చేజిక్కించుకున్నాడు. ఆచరణ సాధ్యంకాని హామీలిచ్చి ఆయన గెలవగాలేనిది, ఆచరణలో సాధ్యమయ్యే హామీలిచ్చి నేను గెలవలేనా అనిపించింది. ఆయన ఉద్యోగాలిస్తానన్నాడు, నేను భారతీయులను ఉద్యోగాల నుండి తీసేసి మా దేశపువాళ్లకు ఇస్తానని హామీ ఇచ్చాను. అంతే.. అమెరికన్లందరూ నాకు అండగా నిలిచారని చెప్పాడు. అది విన్న సత్య నాదెండ్ల... మా చంద్రబాబు దెబ్బకు మీకు అధ్యక్ష ఉద్యోగం వచ్చి మా వాళ్ళ సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలన్నీ పోయాయన్న మాట అని మనసులో అనుకున్నాడు. అక్కడ పలకరింపులు అయిపోయాక అందరూ వైట్‌హౌస్‌కు బయలుదేరారు. చంద్రబాబుతో పాటు ట్రంప్, ఒబామా, బిల్‌క్లింటన్‌లు ఒకే కారులో కూర్చున్నారు. దారిలో పోతుండగా వీరికి లిబర్టీ ఆఫ్ స్టాచ్యూ కనిపించింది. చంద్రబాబుకు ట్రంప్ దానిని చూపిస్తూ... ఇది ప్రపంచ వింతల్లో ఒకటి అని చెప్పాడు. దానికి చంద్రబాబు... విగ్రహాలు కూడా ఒక వింతేనా? ఇలాంటివే మా రాష్ట్రంలో వీధికొకటి లెక్కన వై.యస్.రాజశేఖరరెడ్డి విగ్రహాలు ఉన్నాయన్నాడు. ఆ మాటకు ట్రంప్ ముఖం చిన్నబోయింది. ఇట్లా కాదనుకుని కారును నేరుగా నయాగారా జలపాతం దగ్గరకు పోనిచ్చాడు. నయాగారా జలపాతం చూపిస్తూ... ఇలాంటి జలపాతం ప్రపంచంలో ఎక్కడా ఉండదని ట్రంప్ చెప్పాడు. వెంటనే చంద్రబాబు... మీకు నయాగారా జలపాతం ఒక్కటే... భారీ వర్షాలు, వరదల సమయంలో మా రాష్ట్రానికి వచ్చి చూడు... చెరువులు, కాలువలు తెగి ఊరికొక నయాగారా జలపాతం ఉంటుందని అన్నాడు. ఇక్కడా ట్రంప్‌కు తల కొట్టేసినట్లయ్యింది. నాకే తిక్క అనుకుంటే ఇతనికి నన్ను మించిన తిక్కుంది. ఇతనికి ఇలా కాదు అనుకుంటూ కారును నేరుగా లాడెన్ విమానాలతో నేల కూల్చిన డబ్ల్యూటిసి భవనాల ప్రాంతానికి తీసుకెళ్లాడు. అక్కడ 26/11 మృతులకు అందరూ నివాళులర్పించారు. తర్వాత ట్రంప్ వుండి... లాడెన్ రెండు విమానాలతో ఇక్కడ భవనాలను కూల్చేసాడని చెప్పాడు. దానికి చంద్రబాబు స్పందిస్తూ... మేం ఉగ్రవాదులకు అలాంటి అవకాశాలివ్వం, విమానాలతో కూల్చేంత పటిష్టంగా మేం భవనాలు కట్టం. ఎందుకంటే అక్కడ విమానాలను కూడా నష్టపోవాల్సి వస్తుంది. అందుకే ప్రొక్లైన్ బకెట్‌తో ఒక దెబ్బ కొడితే కూలిపోయేంత నాణ్యతగా భవనాలు కడతామన్నాడు. చంద్రబాబు ప్రతి దానికి కౌంటర్ అటాక్ చేస్తుండడంతో ట్రంప్‌కు చిర్రెత్తింది. ఈ బాబుకు అమెరికా గొప్పతనాన్ని ఎక్కడో చోట అర్ధమయ్యేట్లా చెప్పాలి... అమెరికా గ్రేట్... అని అతని నోటి నుండే అనిపించాలని మనసులో అనుకుంటూ అక్కడ నుండి వైట్‌హౌస్‌కు బయల్దేరారు.

(ఇంకా వుంది)



# తల్లడిల్లిన తండ్రి గుండె



*ఆ క్షణం... ఎంతో భయంకరం... ఆ క్షణం జీవితంలోనే అత్యంత విషాదం... ఆ క్షణం... జీవితమంతా శూన్యం. నీ బిడ్డ ఇక లేడు అన్న వార్తను విన్న ఆ క్షణం... ఆ తండ్రి అనుభవించే బాధను వర్ణించడానికి మాటలు వుండవు. వ్యక్త పరచడానికి భావాలుండవు. అల్లారుముద్దుగా పెంచుకున్న కొడుకు, తన కలల సామ్రాజ్యానికి వారసుడనుకున్న కొడుకు... ఇక లేడు... ఇక రాడు... ఈ క్షణం నుండి నీకు శాశ్వతంగా దూరమయ్యాడు అని తెలిసిన ఆ క్షణం... ఆ తండ్రి పడ్డ వేదన ఎలా ఉంటుందో వూహించగలమా? ఆ క్షణంలో ఈ వ్యాపారాలెందుకు, ఈ కోట్ల ఆస్తులెందుకు, ఈ మంత్రి పదవులెందుకు... అనిపించకుండా ఉంటుందా? పదవీ, పరపతి, ఆస్తులు, అంతస్తులు అన్నీ వున్నా అన్నింటికంటే ప్రాణంగా ప్రేమించే కొడుకు దూరమైతే ఆ తండ్రి పడే మానసిక క్షోభకు ఏమని పేరు పెట్టగలం.*

ఈ నెల 10వ తేదీ తెల్లారుజామున 2గంటల ప్రాంతంలో హైదరాబాద్, జూబ్లీహిల్స్, రోడ్డు 36లో వున్న మెట్రో పిల్లర్ 9ఆర్‌ని 210 కిలోమీటర్ల వేగంతో వచ్చిన బెంజ్ లగ్జరీ కారు ఢీకొట్టింది. ఆ ఫోర్స్‌కు కారు వెనుక భాగం పైకి లేచింది. కారు బానెట్ నుజ్జునుజ్జయ్యి ఇంజన్ కారు మధ్య భాగంలోకి దూసుకొచ్చింది. ఆ ప్రమాద తీవ్రతకు కారును నడుపుతున్న ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ శాఖామంత్రి, దేశ వ్యాప్తంగా 13రాష్ట్రాల్లో నడుపబడుతున్న నారాయణ విద్యాసంస్థలకు అధినేత పొంగూరు నారాయణ కుమారుడు నిషిత్ నారాయణ(23) అతని స్నేహితుడు రాజారవిచంద్ర(23)లు అక్కడికక్కడే దుర్మరణం చెందారు.

ఏ తండ్రయినా, తల్లయినా బిడ్డ తమకు తల కొరివి పెట్టాలని కోరుకుంటారు. కాని, ఇక్కడ విధి తలరాతను మార్చింది. మీ బిడ్డ ఇక లేడు అనే మాటను ఆ తల్లిదండ్రులకు చెప్పగలిగేదెవరు? కాని నిజం చెప్పక తప్పదుగా! లండన్ పర్యటనలో వున్న తండ్రి నారాయణకు కొడుకు మరణవార్త తెలిసింది. ఆ క్షణంలో ఆ తండ్రి అనుభవించిన బాధను ఏ విధంగానూ వర్ణించలేము. దేవుడు అతని ముందు కొచ్చి... నారాయణా, నీకు ఒక్క అవకాశమిస్తున్నాను, నీకు నీ బిడ్డ కావాలా? లేక మంత్రి పదవి, వేలకోట్ల ఆస్తులు, విద్యా సంస్థలు కావాలా? అనే చిన్న ఆప్షన్ ఇచ్చి వుంటే ఆ తండ్రి ఒక్క క్షణం కూడా ఆలస్యం చేసి వుండడు. నా బిడ్డను నాకివ్వు స్వామి, కట్టుబట్టలతో రోడ్డు మీద నిలబడతాను అని చెప్పుకుని ఉండేవాడు. ఒక్క నారాయణే కాదు, బిడ్డల విషయంలో ఏ తండ్రి అయినా ఇలాంటి ఆప్షనే తీసుకుంటాడు. ప్రభుత్వం పెట్టే పరీక్ష అయితే ఆప్షన్ అన్నా ఉండేది. కాని దేవుడు పెట్టే పరీక్షకు సెకండ్ ఆప్షన్ లేకుండా పోయింది. తన బిడ్డను కాపాడుకునే ఏ చిన్న ఆప్షన్ కూడా నారాయణకు లేకుండా పోయింది. రోడ్డు ప్రమాదాలకు గురై ప్రాణాపాయ స్థితిలో తమ ఆసుపత్రిలో చేరిన ఎంతోమందికి ప్రాణం పోసిన నారాయణ ఆసుపత్రి అధినేతకు కనీసం తన బిడ్డ ప్రాణాలను నిలబెట్టుకునే అవకాశం కూడా రాలేదు.

ఎదిగొచ్చిన కొడుకు, 23ఏళ్ల ప్రాయం, చదువు పూర్తయ్యింది, ఆరు నెలల క్రితమే నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టాడు... తండ్రి రాజకీయాలలో, అమరావతి రాజధాని పనుల్లో తలమునకలై వుంటే నిషిత్ నారాయణ దేశ వ్యాప్తంగా 13రాష్ట్రాలలో వున్న నారాయణ విద్యాసంస్థలను పర్యవేక్షించసాగాడు. ఇంకో ఏడాది గడిస్తే నారాయణ ఇక విద్యాసంస్థల జోలికే రాకుండా రాజకీయాలలోనే పూర్తికాలం గడిపేయొచ్చన్నంతగా నిషిత్ నారాయణ సమర్థవంతంగా పనిచేయసాగాడు. అయితే అతని జోరుకు విధికి కన్నుకుట్టింది. రోడ్డు ప్రమాదం రూపంలో నిషిత్‌ను ఆ తండ్రికి దూరం చేసింది.

నిషిత్ నారాయణ భౌతిక కాయానికి 10వ తేదీ హైదరాబాద్ అపోలో ఆసుపత్రిలో పోస్టుమార్టమ్ నిర్వహించారు. అనంతరం రాత్రికి భౌతికకాయాన్ని నెల్లూరుకు తరలించారు. కొడుకు మరణవార్త వినగానే లండన్ పర్యటనలో వున్న నారాయణ 10వ తేదీ అర్ధరాత్రికి నెల్లూరు చేరుకున్నారు. కొడుకు మృతదేహం పై పడి తండ్రి నారాయణ, తల్లి రమాదేవిలు కన్నీరు మున్నీరుగా విలపించారు. నిషిత్ మరణవార్త తెలిసి రాష్ట్ర మంత్రివర్గమే నెల్లూరుకు కదలివచ్చింది. నారాయణ ఆసుపత్రి ప్రాంగణం శోకవనంగా మారింది. మంత్రులు, అన్ని పార్టీల ప్రముఖులు, ఉన్నతాధికారులు, ప్రజలు నిషిత్ నారాయణ భౌతిక కాయం వద్ద నివాళులర్పించి నారాయణను పరామర్శించారు.

11వ తేదీ ఉదయం నారాయణ ఆసుపత్రి నుండి పెన్నానది ఒడ్డున శ్మశాన వాటిక వరకు అంతిమయాత్ర సాగింది. చితిపై నిషిత్ భౌతిక దేహాన్ని ఉంచగా... నాకు కొరివి పెడతావనుకుంటే నా చేత తలకొరివి పెట్టించుకుంటున్నావా అని ఆ తండ్రి నారాయణ మనసులో అనుకుంటూ బిడ్డకు తలకొరివి పెట్టిన సంఘటన ప్రతి మనసును చలించేలా చేసింది. చేతికందిన చెట్టంత కొడుకును కోల్పోయిన నారాయణ, రమాదేవిలకు సానుభూతి తెలుపుతూ, వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తోంది 'లాయర్'.








# అమరా సేవలు అభినందనీయం



కావలి పట్టణ టిడిపి అధ్యక్షులు అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా సేవలు అభినందనీయమని రాష్ట్ర రాజధాని నిర్మాణ కమిటి సభ్యులు, మాజీశాసనసభ్యులు బీద మస్తాన్‌రావు అన్నారు. 7వ తేదీ స్థానిక వాయునందనా ప్రెస్ వీధిలో అమరా సోదరుల ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బీద మస్తాన్‌రావుతో పాటు కావలి డిఎస్పీ రాఘవరావులు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అమరా సోదరులైన వేదగిరి, సుబ్బారావులు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను తక్షణ పరిష్కార దిశగా పయనిస్తున్నారన్నారు. పట్టణంలో ప్రజలకు మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని, అందుకు తమవంతు సహకారం అందిస్తామన్నారు. అనంతరం ఎన్టీఆర్ ఆరోగ్య సేవాపథకం క్రింద సీఎం సహాయనిధి నుండి మంజూరైన 13.65 లక్షల రూపాయల చెక్కుల్ని లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ పి.అలేఖ్య, పట్టణ ప్రధానకార్యదర్శి జ్యోతి బాబురావు, మాజీ పట్టణ అధ్యక్షులు ఎం.వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ విజయలక్ష్మి, ఏజిపి శ్రీనివాసులు, పాదర్తి నాగరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కావలి కబుర్లు

# ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవం




ప్రకృతి వైపరీత్య బాధితులు, అంటురోగాల పీడితులు, అనాథల సేవకు పునరంకితం కావాలని కావలి ఆర్డీఓ, రెడ్‌క్రాస్ అధ్యక్షులు ఐ.భక్తవత్సలరెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక రెడ్‌క్రాస్ భవనంలో ప్రపంచ రెడ్‌క్రాస్ దినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ రెడ్‌క్రాస్ ఉద్యమ స్థాపకులు 'సర్‌హెన్రీ డ్యూనాంట్' జన్మదినాన్ని ప్రపంచ రెడ్‌క్రాస్ దినంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో రెడ్‌క్రాస్ సేవలు సమాజానికి అవసరమన్నారు. రక్తనిధి, మరణానంతర సేవలు, యోగా శిక్షణతో పాటు పలు అంటు వ్యాధులను నిరోధించే వాక్సిన్‌లను ప్రజలకు అందించేందుకు కృషి చేస్తామని అన్నారు. డివిజన్‌లోని అన్ని మండలాలలో సభ్యత్వ నమోదు ప్రారంభిస్తామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ యోగా కేంద్రం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా, 21మంది రక్తదానం చేశారు. శిబిరాన్ని కె.హరినారపరెడ్డి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సిఎల్ఎన్ రెడ్డి, డాక్టర్ బి.రవికుమార్, డి.రవిప్రకాష్, గంధం ప్రసన్నాంజనేయులు, తన్నీరు మల్యాద్రి, డి.సుధీర్ నాయుడు, యాసిన్‌షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తి న్యూస్

# మాస్టర్ ప్లాన్ అమలయ్యేనా?

- **స్థానికులు సహకరిస్తారా?**

దక్షిణకాశిగా ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయ మాస్టర్ ప్లాన్ అమలుకు ఉన్నతస్థాయి అధికారులు ధృఢ నిశ్చయంతో ముందుకు సాగుతున్నారు. ఆలయ పట్టణాల్ని చక్కగా తీర్చిదిద్దేవిధంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఆదేశాలతో దేవాదాయ శాఖ అధికారులు చొరవతో, జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్న పర్యవేక్షణలో ముందుకు సాగుతున్నారు. ఆ శాఖ ప్రత్యేక నిపుణులతో ప్రతిపాదనలు, ప్లాన్లు రూపకల్పన చేశారు. ఈ పథకం అమలుకు ప్రత్యేక కమిటీని నియమిస్తున్నట్లు చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్ గిరిష్ ప్రకటించారు.

పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద 173 ఇళ్ళ బాధితులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బాధితులు వచ్చి మా స్థలాలు మీకు ఇవ్వమని ఖరాఖండిగా చెప్పారు. దీంతో మాస్టర్ ప్లాన్ అమలవుతుందా? స్థానికులు సహకరిస్తారా? సర్వత్రా మాస్టర్ ప్లాన్ అమలుపై చర్చలు సాగుతున్నాయి. అయితే అధికారులు మాత్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఆదేశాల్ని తప్పనిసరిగా అమలు జరిపేలా చర్యలు తీసుకుంటున్నారు. స్థానికులు మాట్లాడుతూ మాది ఆరవ తరము జరుగుతుంది, మా తాత ముత్తాల నుంచి మేము ఏదోఒక చిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాము. మా కడుపులు కొట్టవద్దు నాయనా? అని జాయింట్ కలెక్టర్ గిరిష్, శ్రీకాళహస్తీశ్వరాలయ కార్యనిర్వహణాధికారి భ్రమరాంబ, ఆలయ చైర్మన్ పోతుగుంట గురవయ్యానాయుడు, తహశీల్దార్ చంద్రయ్యను వేడుకుంటున్నారు. 173 ఇళ్ళు ఇవ్వడానికి విముఖత వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వానికి భూసేకరణ చట్టం ఉపయోగించే అవకాశం వున్నప్పటికి మీ పూర్తి సహకారంతో మాస్టర్ ప్లాన్ అమలులో ముందుకు వెళ్ళాలని దానికి మీ సహకారం కావాలని మీకు మంచి నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ వారికి భరోసా ఇచ్చారు.



# రూ.60లక్షలతో తెప్పోత్సవం ఘాట్

**- నగర మేయర్ అబ్దుల్ అజీజ్**

నెల్లూరు నగరంలోని నవాబుపేట శివాలయం తెప్పోత్సవానికి మైపాడుగేటు వద్ద రూ. 60లక్షలతో ఘాట్ నిర్మించనున్నట్లు నెల్లూరు నగర మేయర్ అబ్దుల్ అజీజ్ తెలిపారు. మంగళవారం మైపాడు గేట్ ప్రాంతంలోని జాఫర్ సాహెబ్ కాలువను ఆయన నగర కమిషనర్ ఢిల్లీరావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తెప్పోత్సవానికి ఏటా ఐదు లక్షల మంది భక్తులు హాజరవుతున్నారన్నారు. అయితే తెప్పోత్సవం నిర్వహించే జాఫర్ సాహెబ్ కాలువలో వసతులు లేకపోవడంతో నిర్వాహకులు, భక్తులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సంక్రాంతి పండుగల్లో భాగంగా జరిగే దేవుళ్ళ పూరేగింపు, పారువేట ఘట్టాలను ఘనంగా నిర్వహించేందుకు ఘాట్ అవసరం ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని అత్యాధునిక వసతులతో ఘాట్ నిర్వహిస్తున్నామన్నారు. అలాగే మూలాపేట శివాలయం కోనేరును ఆధునీకరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. కార్పొరేటర్లు మామిడాల మధు, పొత్తూరు శైలజ, కిన్నెర ప్రసాద్, ఉచ్చి భువనేశ్వరప్రసాద్, తెప్పోత్సవం నిర్వాహకుడు మద్దూరు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్‌క్రాస్ సేవలు అభినందనీయం



నెల్లూరుజిల్లాలో ఇండియన్ రెడ్‌క్రాస్ చేస్తున్న సేవలు అభినందనీయమని సెట్నల్ సిఇఓ సుబ్రహ్మణ్యం తెలిపారు. ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం సాయంత్రం నెల్లూరు నగరంలోని గాంధీబొమ్మ సెంటర్ నుంచి రెడ్‌క్రాస్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఇఓ మాట్లాడుతూ వివిధ విభాగాల ద్వారా ప్రజలకు రెడ్‌క్రాస్ అత్యుత్తమ సేవలు అందిస్తుందన్నారు. నారాయణ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి మధుమేహ వైద్యనిపుణులు డాక్టర్ అమరేష్‌రెడ్డి మాట్లాడుతూ మధుమేహ వ్యాధిపట్ల నిర్లక్ష్యం చేయరాదన్నారు. ప్రస్తుతం వ్యాధిగ్రస్తుల సంఖ్య నానాటికి పెరుగుతుందని, జీవనశైలిని మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రెడ్‌క్రాస్ ఛైర్మన్ డాక్టర్ ఏ.వి.సుబ్రహ్మణ్యం జిల్లాలో రెడ్‌క్రాస్ ఎలాంటి సేవలను అందిస్తుందో వివరించారు. అనంతరం అత్యుత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రతిభాపురస్కారాలు అందజేశారు. రెడ్‌క్రాస్ సంస్థ ఉపాధ్యక్షుడు నరసారెడ్డి, కోశాధికారి మోహన్‌లాల్‌జైన్, దాతలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను రక్షించుకోవాలి

**- ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం**

నూతన జాతీయ విద్యావిధానం ప్రభుత్వ పాఠశాలలు దెబ్బతినేలా ఉందని, ఆ పాఠశాలలను రక్షించుకోవాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం అన్నారు.

నెల్లూరు నగరంలోని డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో మంగళవారం యూటిఎఫ్ జిల్లా స్థాయి శిక్షణ తరగతులు జరిగాయి. ఈ సందర్భంగా విఠపు మాట్లాడుతూ నూతన విధానం విద్యార్థుల్లో అంతరాలు పెంచేదిగా ఉందన్నారు. ఉపాధ్యాయులపై భారం పెరిగితే పాఠశాలలు దెబ్బతింటాయన్నారు. కొఠారి చెప్పిన కామన్ స్కూల్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. యూటిఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి బాబురెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే బదిలీల షెడ్యూల్ విడుదల చేయాలన్నారు. పాఠశాలల మూసివేతను అంగీకరించేది లేదన్నారు. అక్రమ బదిలీలు నిలుపు చేయాలని, మునిసిపల్, ఎయిడెడ్ స్కూళ్ళ టీచర్ల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూటిఎఫ్ నాయకులు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



**అనుకోకుండా..**

# దొరికిన దొంగ

దొంగ దొరక్కపోడు... దొంగతనం బయటపడకుండా పోదు. దొంగతనాలు చేసేవాడి వ్యవహారశైలే వాడిని దొంగగా పట్టిస్తుంది. ఇలాంటి వ్యవహారశైలితోనే 16ఏళ్ల మోటార్‌బైక్‌ల దొంగ నెల్లూరు ఒకటోనగర పోలీసులకు పట్టుబడ్డాడు. బుధవారం నెల్లూరులోని ఇరుకళల పరమేశ్వరి గుడివద్ద పోలీసులు వాహనాలను ఆపి తనిఖీలు చేయసాగారు. ఈ సమయంలో అటుగా బైక్‌పై వచ్చిన కుర్రాడు పోలీసులను చూసి పారిపోసాగాడు. పోలీసులకు అనుమానమొచ్చి ఆ కుర్రాడిని వెంబడించి పట్టుకున్నారు. అతనిని గట్టిగా అడిగితే అసలు విషయం బయటపెట్టాడు. తాను చేసిన బైక్ దొంగతనాలను ఒప్పుకున్నాడు. వన్‌టౌన్ సిఐ అబ్దుల్ కరీం, సిబ్బంది ఆ కుర్రాడి నుండి లక్షా 50వేల విలువ చేసే ఐదు మోటార్ బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు.

# క్రీడాకారులకు పౌష్టికాహార పంపిణీ



ఈ నెల 10వ తేదీ నెల్లూరులోని ఏసి సుబ్బారెడ్డి స్టేడియం వాకర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు నలుబోలు బలరామయ్యనాయుడు, కార్యదర్శి స్వర్ణ రమేష్‌బాబుల ఆధ్వర్యంలో 700మంది క్రీడాకారులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. దాతలుగా డాక్టర్ శ్రీనివాసకుమార్, సుంకర మధులు వ్యవహరించగా, నెల్లూరు నగర ఎమ్మెల్యే పి.అనిల్‌కుమార్‌యాదవ్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో షణ్ముఖరామ్, ఎన్ఎల్‌వి ప్రసాద్, కెఎం రెడ్డి, రాజారమేష్, గఫార్, వేణుగోపాల్‌రెడ్డి, వాకర్స్ సభ్యులు పాల్గొన్నారు.



ఇటీవల గూడూరులోని రెడ్ సంస్థ ద్వారా దివ్యాంగులకు ఫలసరుకులు అందజేస్తున్న ఇన్నర్‌వీల్ క్లబ్ మరియు ఆంధ్ర మహిళా మండలి గౌరవాధ్యక్షురాలు డాక్టర్ సి.రోహిణి, అధ్యక్షులు వై.స్నేహలతారెడ్డి, ఇన్నర్‌వీల్, ఆంధ్ర మహిళా మండలి సభ్యులు.

# ఢిల్లీ చూపు... ఎవరి వైపు?

(మొదటి పేజీ తరువాయి)

భావిస్తున్నారు. టీడీపీతో పొత్తు వల్లే 30 ఏళ్లుగా ఈ రాష్ట్రంలో ఎదగలేకపోయామని గుర్తించారు. అదీగాక చంద్రబాబు కంటే కూడా జగన్‌ను నమ్మకమైన నేస్తంగా భావిస్తున్నారు. చంద్రబాబు ఎటు గాలి తోలితే అటు మొగ్గుతాడు. రేపు ప్రతిపక్ష పార్టీలన్నీ ఫ్రంట్ కడితే చంద్రబాబు పోయి వారి ముందు నిల్చున్నా ఆశ్చర్యపోవాల్సిందేమీ లేదు. అదే జగన్ అయితే ఇచ్చిన మాట తప్పడు. నాలుగు పదుల వయసులోనే ప్రపంచంలోనే శక్తివంతమైన నాయకురాలిగా ఫోర్బ్స్ జాబితాలో చోటు దక్కించుకున్న సోనియాగాంధీని ఎదిరించి, ఆమెతో రాజీపడకుండా 16నెలలు జైలులో గడిపిన జగన్‌పై మోడీ, అమిత్‌షాలకు ప్రత్యేక నమ్మకముంది. అందుకే వాళ్లు చంద్రబాబుతో కంటే జగన్ వైపే ఎక్కువగా చూస్తున్నట్లు తెలుస్తోంది. బహుశా రాష్ట్రపతి ఎన్నికల తర్వాత రాష్ట్ర రాజకీయాలలో సమీకరణలు మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నెల 10వ తేదీన ఢిల్లీలో ప్రధాని నరేంద్రమోడీని వైసిపి అధినేత వై.యస్.జగన్మోహన్‌రెడ్డి కలవడం, రాష్ట్రంలో పరిస్థితులను నివేదించడం, రాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థిగా బేషరతుగా మద్దతునిస్తామని ఆయన ప్రకటించడం... రాష్ట్ర రాజకీయాల్లో సరికొత్త ప్రకంపనలు రేపుతోంది. ముఖ్యంగా ప్రధానమంత్రి కార్యాలయం నుండే జగన్‌కు అపాయింట్‌మెంట్ రావడం తెలుగుదేశం నాయకులకు మింగుడు పడడం లేదు. కేసులను మాఫీ చేసుకునేందుకే జగన్ మోడీ వద్ద మోకరిల్లాడని తెలుగుదేశం నాయకులు అప్పుడే తమ అక్కసు వెళ్ళగక్కారు. దీనిపై రాష్ట్ర బీజేపీ నాయకులే తెలుగుదేశం వాళ్ళకు కౌంటర్ సమాధానం ఇచ్చారు. ఇప్పటివరకు కూడా కేంద్రం మీద ఒత్తిడి తెచ్చి ఎలక్షన్‌లోపే జగన్‌ను జైలుకు పంపిస్తారని ఒక నమ్మకం తెలుగుదేశం నాయకుల్లో ఉండేది. జగన్‌కు మోడీ నుండి వచ్చిన పాజిటివ్ రెస్పాన్స్‌తో తెలుగుదేశం నాయకుల కలలు కరిగిపోతున్నాయి. ముఖ్యంగా మోడీ, అమిత్‌షాల ద్వయం ఏపిని టార్గెట్‌గా పెట్టుకుంది. వచ్చే ఎన్నికల్లో టీడీపీని దూరంగా పెట్టి రాష్ట్రంలో పోటీ చేయడానికి సన్నాహాలు చేస్తోంది. అవసరమైతే ఒంటరిగా పోటీ చేయడమా, లేక జాతీయ రాజకీయాల్లో తమకు ఎప్పుడూ అడ్డుపడని, పడలేని వై.యస్.జగన్మోహన్‌రెడ్డితో పొత్తు కుదుర్చుకుని ముందుకు సాగడమా? అనే దానిపై కూడా రాష్ట్రపతి ఎన్నికల తర్వాత ఒక స్పష్టత వచ్చే అవకాశముందని విశ్వసనీయ సమాచారం.

# కోటలు దాటిన మాటలు

(5వ పేజీ తరువాయి)

గౌరవం పొందారు. కాని ఇప్పుడు ఇప్పటిదాకా సంపాదించుకున్న ఆ గౌరవాన్ని పోగొట్టుకుంటున్నారు. జగన్‌పై వివేకా చేసే విమర్శలను ఎవరూ పర్శించడం లేదు. ప్రతిఒక్కరూ, ఆఖరుకు తెలుగుదేశం వాళ్ళు కూడా వీళ్ళు ఈ స్థాయికి దిగజారిపోయారా అని అనుకుంటున్నారు. చివరకు సొంత తమ్ముడు ఆనం విజయకుమార్‌రెడ్డే తన అన్న ఆనం వివేకాను వీధుల్లో పెట్టాడు. అన్న అని కూడా చూడకుండా నిలువునా కడిగేసాడు. ఇక నెల్లూరు నగర ఎమ్మెల్యే పి.అనిల్‌కుమార్‌యాదవ్ వివేకాపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించడం, దీనిపై వివేకా తనయుడు ఆనం రంగమయూర్‌రెడ్డి స్పందించి అనిల్‌ను ఒరే అని సంబోధిస్తూ సవాల్ విసరడం, వైసిపి కార్పొరేటర్ పి.రూప్‌కుమార్‌యాదవ్ మయూర్‌కు కౌంటర్ ఇస్తూ మూడడుగుల మనిషివి, ఆడోళ్లచేత కొట్టించుకుంటావని హెచ్చరించడం... వంటి మాటలన్నీ కూడా హద్దులు దాటినవే! సాధారణంగా ఇంకో సామాజికవర్గం నాయకులు ఆరు దశాబ్దాల రాజకీయ చరిత్ర కలిగిన ఆనం సోదరులపై విమర్శలు చేస్తే రెడ్లలోనన్నా రోషం రావాలి. కాని నెల్లూరులో రెడ్లు కూడా అనిల్‌కు ఈ విషయంలో మద్దతునిస్తున్నారు. ఈరోజుకీ ఆనం పక్కన తిరిగే వాళ్ళు కూడా జగన్‌పై ఆయన చేసే విమర్శలను సహించడం లేదు. కాకపోతే వివేకా కోసం భరిస్తున్నారంతే! రోజురోజుకీ జగన్‌పై రెచ్చిపోతూ జనంలో పలుచబడిపోతున్నాడు వివేకా! అంతేకాదు, తన రాజకీయ చరిత్రతో పోల్చుకుంటే ఏ మాత్రం దరిదాపుల్లోలేని నాయకుల చేత నానా మాటలనిపించుకోవడం అతనికి అవసరమా?



SRI. K.V. RATNAM
'శీలేన శోభతే విద్య'

# SSC 2017 లో
# రత్నం స్కూల్స్
# 10 GPA ల ప్రభంజనం

## నెల్లూరు జిల్లా నుండి రికార్డు స్థాయిలో 154 మంది రత్నాలు



B. LAHARI H.T. NO. 1717104010
P.B.S. SAILAJA H.T. NO. 1717102584
L. PAVANI H.T. NO. 1717103314
T. NAGA TANUJA H.T. NO. 1717102806
J. BHAVYA SRI H.T. NO. 1717113868
K. BHAVYA H.T. NO. 1717114045
CH. BHUVAN H.T. NO. 1717114053
M. DURGA SAI H.T. NO. 1717114012
SK. FAYAZ AHMAD H.T. NO. 1717113927
M. GANESH RAMA NARAYANA H.T. NO. 1717114007
G. JAGADEESH H.T. NO. 1717113796
R. MADHUSUDHAN H.T. NO. 1717114003
M. MANASA H.T. NO. 1717113860
V. MURALI KRISHNA H.T. NO. 1717114054
SK. NADEEM BASHA H.T. NO. 1717113879



M. SARAYU H.T. NO. 1717114058
T. SREEJA H.T. NO. 1717113766
G. SRINADH H.T. NO. 1717114000
K. SRUTHI H.T. NO. 1717114005
CH. SUMANTH H.T. NO. 1717113999
M. SUREKHA H.T. NO. 1717114027
A. THULASI H.T. NO. 1717114010
K. VASUNDARA H.T. NO. 1717113869
K. VENKATA PAVAN H.T. NO. 1717113881
T. VENKATA SAI TEJA H.T. NO. 1717113865
V. VIKAS H.T. NO. 1717114011
P. VINOD KUMAR H.T. NO. 1717113883
M. VISHNU VARDHAN H.T. NO. 1717113976
A. HIMA SAHITHYA H.T. NO. 1717119703
E. DAYA SANKALP H.T. NO. 1717118147



P. HEMANTH KUMAR REDDY H.T. NO. 1717118241
P. LAKSHMI SAI H.T. NO. 1717119074
P. PRAJWALA H.T. NO. 1717117336
P. PRAMODH REDDY H.T. NO. 1717117109
P. SUSHMA SREE H.T. NO. 1717118233
P.C. VARA LAKSHMI H.T. NO. 1717117735
P.VENKATA SUMA GEETHIKA H.T. NO. 1717117136
S. SAI CHINMAI CHANDANA H.T. NO. 1717118954
S. SATHIYA SEELAN H.T. NO. 1717118926
SK. MEERA JASMIN H.T. NO. 1717119302
T. JHANSI H.T. NO. 1717118193
V. BALAJI H.T. NO. 1717119120
V. KEERTHI REDDY H.T. NO. 1717119637
A.PRANATHI H.T. NO. 1717119520
C.RESHMI KIRAN H.T. NO. 171711722



L. GOWTHAM H.T. NO. 1717117107
M. BLESSY H.T. NO. 1717118085
P. BHAVANA H.T. NO. 1717118205
P. SANTOSHI RHEA H.T. NO. 1717119227
P.V. HEMA H.T. NO. 1717117519
SK. MOHAMMAD OMER H.T. NO. 1717117265
SK. YOUSUFA JABEEN UL ROSHNARA H.T. NO. 1717119285
T. SAI SAMHITHA H.T. NO. 1717118119
V. HANVITHA H.T. NO. 1717117129
V. THARUN KRISHNA H.T. NO. 1717119624
V.V. YASHASWINI H.T. NO. 1717117213
Y. LIKHITHA H.T. NO. 1717118031
P. ANKI REDDY H.T. NO. 1717114025
G. BHANU PRADEEP H.T. NO. 1717113911
H. VENKATA VARMA H.T. NO. 1717102954



T. SAI CHAND H.T. NO. 1717102430
T. SIVA HARITHA H.T. NO. 1717103471
U. BENJAMIN SHOBITH H.T. NO. 1717103170
V. VENKATA SUJAY H.T. NO. 1717102428
B. MANVITHA H.T. NO. 1717104593
G. SREEJA H.T. NO. 1717104263
K. GANESH BABU H.T. NO. 1717106798
K. NISHITHA H.T. NO. 1717105128
N. NIHARIKA H.T. NO. 1717104273
P. BALAJI H.T. NO. 1717106290
P. ESWAR SAI H.T. NO. 1717104257
P. HARITHA H.T. NO. 1717105426
P. SRI SAI KAIVALYA RAM H.T. NO. 1717106528
T. ABHISHEK H.T. NO. 1717104367
B. HASWITHA H.T.NO. 1717109568



T. VENKAT KIRTHI H.T. NO. 1717108138
K. BHAVANA H.T. NO. 1717104739
M. MAHITHA H.T. NO. 1717105468
V. NEELIMA H.T. NO. 1717105304
POOJA PRAVALLIKA H.T. NO. 1717104433
M. PRANAVI H.T. NO. 1717105638
K. RUPA H.T. NO. 1717106223
P.V. SHRIYA H.T. NO. 1717106716
P.V. SWATHI H.T. NO. 1717106474
CH. HARSHITHA H.T. NO. 1717116686
K. LAKSHMI MEGHANA H.T. NO. 1717117856
L.V. SAI CHARAN H.T. NO. 1717116959
M.V.S. KARTHYKEYA H.T. NO. 1717116684
MEERAM PRASAD H.T. NO. 1717117160
P.V. AKSHITHA PUJA H.T. NO. 1717116993



SK. WAHIDA SULTHANA H.T. NO. 1717115217
U. VANDANA H.T. NO. 1717115167
A.MADHURYA H.T. NO. 1717130032
A.TEJESWINI H.T. NO. .1717129332
K.MANOGNA H.T. NO. 1717129497
K.V.MANVITHA H.T. NO. 1717129649
M.PANESH H.T. NO. 1717129695
M.SUSMITHA H.T. NO. 1717129322
B. SAI ROHITH H.T. NO. 1717107489
K. SREE CHARAN H.T. NO. 1717107728
M. SUMA LAHARI H.T. NO. 1717109291
M. AMARNATH H.T. NO. 1717109039
B.JASWANTH H.T. NO. 1717107962
GM VEMA REDDY H.T. NO. 1717108971
K. KOUSHIK H.T. NO. 1717107421



B.P. NARASIMHA H.T. NO. 1717113829
K. NITHISH REDDY H.T. NO. 1717114041
T. PENCHALA SUMANTH SAI H.T. NO. 1717113908
T. PRIYANKA H.T. NO. 1717113775
N. RAGHU RAMI REDDY H.T. NO. 1717113871
A. RAKESH H.T. NO. 1717114057
B. RITWIK REDDY H.T. NO. 1717114013
G. HARSHITHA H.T. NO. 1717118988
I. RITHISH H.T. NO. 1717117588
K. SHESHANK REDDY H.T. NO. 1717113976
K. SUMANTH H.T. NO. 1717119771
K.V.P. RASAGNA H.T. NO. 1717117887
M. VAMSI REDDY H.T. NO. 1717119122
MD. SUMAIYA H.T. NO. 1717119250
CH.DIVYESH H.T. NO. 1717119010



CH.TEJASWINI H.T. NO. 1717118978
K. SAI RITISH H.T. NO. 1717119674
K.ASHOK H.T. NO. 1717119325
K. HARI PRIYA H.T. NO. 1717119676
K. LAVANYA H.T. NO. 1717119008
K.SHINY HARSHITHA H.T. NO. 1717118265
J. SUNIL REDDY H.T. NO. 1717102830
M. HYNDAV VARMA H.T. NO. 1717103563
P. TEJASWINI H.T. NO. 1717104022
E. VENKATA BHAVYA SANTHOSHI H.T. NO. 1717103469
R. V. ASHISH VARMA H.T. NO. 1717103322
S. MEGHANA SRI LASYA H.T. NO. 1717103328
T. NANDINI H.T. NO. 1717102488
G. LAKSHMI SRESHTA H.T. NO. 1717107183
K. LAKSHMI ISWARYA H.T. NO. 1717107583



K. SEERSHIKA H.T. NO. 1717109115
N. PRANEETH H.T. NO. 1717109017
R. YASHWANTH SAI H.T. NO. 1717109217
P. RISHITHA H.T. NO. 1717107477
P. SAANDHEEP H.T. NO. 1717107479
S. HANEESH H.T. NO. 1717117011
V. SANDHYA H.T. NO. 1717116792
A. VENKATA RAJITHA H.T. NO. 1717114903
B. SASMITHA H.T. NO. 1717115251
CH. SINDHU H.T. NO. 1717115119
K. SNEHA PRIYA H.T. NO. 1717115446
P. SASI PRIYA H.T. NO. 1717115001
K. SAI REKHA H.T. NO. 1717107544
N. SRINIJA H.T. NO. 1717109309
N. VENKAT NAVEEN H.T. NO. 1717107646



D.GEETHIKA BHARGAVI H.T. NO. 1717100795
SK. SADAF ANJUM H.T. NO. 1717100653
P. VAMSI PRIYA H.T. NO. 1717121273
Y. CHANDANA PRIYA H.T. NO. 1717122068

ఈ ఘన విజయాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు అభినందనలు..
సహకరించిన తల్లిదండ్రులకు ధన్యవాదములు.. విజయాలకు కారకులైన అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు...

**154** Students who made us proud by securing GPA score of **10/10**

**1021** Students Secured above **9/10**

| GPA | 10/10 | 9.8 ABOVE 10 | 9.7 ABOVE 10 | 9.5 ABOVE 10 | 9.3 ABOVE 10 | 9.2 ABOVE 10 | 9.0 ABOVE 10 |
|---|---|---|---|---|---|---|---|
| Number of Students | 154 | 294 | 432 | 598 | 747 | 881 | 1021 |

కె.వి. రత్నం
చైర్మన్

కె. వేణుగోపాల్
మేనేజింగ్ డైరెక్టర్

డా॥ కె. క్రిష్ణ కిషోర్, M.S. (Ortho.,)
అకడమిక్ డైరెక్టర్

RATNAM HIGH SCHOOL

## రత్నం స్కూల్స్ నెల్లూరు
### డే & రెసిడెన్షియల్ స్కూల్స్

| PIDATHAPOLUR | SARASWATHI NAGAR | HARANATHPURAM |
|---|---|---|
| 94409 35209, 92480 48090 | 92464 33550, 92464 33681 | 87900 42323, 98669 65577 |


Edited, Published, Printed & Owned by **THUNGA SIVAPRABHATH REDDY**, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Printed & Published at **Roopa Graphics**, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Ph:2323485. Editor-**THUNGA SIVAPRABHATH REDDY,** Executive Editor-**G.SREENIVASULU REDDY**. e-mail: roopagroup@yahoo.com